
www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
02 అక్టోబర్ 2023
సంపుటి:1 సంచిక:270

# విశాల భారతి

తెలుగు దినపత్రిక








## తెలంగాణలో కరప్షన్.. కమీషన్

- రుణమాఫీ ఎందుకు అమలుచేయలేదు
- రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు
- కేసీఆర్ కుటుంబస్వామ్యంగా మార్చారు
- కారు స్టీరింగ్ మజ్లిస్ చేతిలో ఉంది
- బీజేపీకి ఆదరణ పెరుగుతోంది
- మేం పవర్ లోకి వస్తే పసుపుబోర్డు, గిరిజన వర్సిటీ తీసుకొస్తాం
- పాలమూరు సభలో ప్రధాని మోడీ

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో కరెప్షన్.. కమీషన్ పెరిగిపోయాయని ప్రధాని నరేంద్ర మోడీ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. కారు స్టీరింగ్ మజ్లీస్ చేతిలో ఉందని చెప్పారు. ఆదివారం మహబూబ్ నగర్ లో నిర్వహించిన బీజేపీ బహిరంగసభలో మోడీ మాట్లాడారు. తెలంగాణలో మార్పు రావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. పాలమూరు బిడ్డలకు శుభాభినందనలు, పదే పదే నా కుటుంబ సభ్యులారా అంటూ తెలుగులో ప్రస్తావించారు. మోదీ ప్రసంగంలో ఆద్యంతం కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పింది. కాంగ్రెస్ బీఆర్ఎస్ రెండూ కుటుంబపార్టీలే. కరప్షన్, కమీషన్ అనే సిద్ధాంతాల మీద తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థను కుటుంబ

..మిగతా 2 లో



## 50 వేల ఓట్ల మెజారిటీతో వీరేశం గెలవబోతున్నడు

- పీసీసీ నేత, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ఉమ్మడి జిల్లాలో 12 స్థానాలు గెలవబోతున్నాం
- మంత్రి జగదీశ్‌రెడ్డికి డిపాజిట్ రాకుండా చేస్తాం
- చిరుమర్తి లింగయ్య గురించి మాట్లాడడం వృథా

**విశాల భారతి, హైదరాబాద్:** అభ్యుదయ భావాలు ఉన్న వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందని పీసీసీ ఎలక్షన్‌స్క్రీనింగ్ కమిటీ మెంబర్, పార్టీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నకిరేకల్ లో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలతో చర్చించిన తర్వాతనే వేముల వీరేశంను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకున్నామని చెప్పారు. నకిరేకల్ లో 50 వేల మెజార్టీతో వేముల వీరేశం గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం

..మిగతా 2 లో



## నమో అంటే నమ్మించి మోసం చేయడం

- పసుపుబోర్డు, గిరిజనవర్సిటీ పాత హామీలే
- ప్రజలు జాతీయ స్థాయిలో మార్పు కోరుకుంటున్నారు
- ఆదానీ చేతిలో బీజేపీ స్టీరింగ్
- రుణమాఫీ జరగలేదనడం మిలియన్ డాలర్ జోక్
- ఐటీమంత్రి కేటీఆర్

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:** నమో అంటే నమ్మించి మోసం చేయడమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్ పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ.. పసుపు బోర్డు ఏర్పాటు, గిరిజన

..మిగతా 2 లో



## బీఆర్ఎస్ కు మరో షాక్

- పార్టీని వీడిన కసిరెడ్డి నారాయణరెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్టు ప్రకటన
- ఆరు గ్యారెంటీలతో ప్రజలకు మేలంటూ కామెంట్

**హైదరాబాద్,విశాలభారతి:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీలో అసంతృప్తజ్వాలలు భగ్గుమంటున్నాయి. పార్టీలో సుదీర్ఘకాలం పని చేసిన నేతలు కేసీఆర్ కు షాకులిస్తున్నారు. అసెంబ్లీ టికెట్లు దక్కని నేతలు ఒకరి తర్వాత ఒకరు గులాబీ పార్టీకి రాజీనామా చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ కు బై బై చెప్పేశారు. హస్తం పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల హామీతో పేదలకు మేలు జరుగుతుందని.. అందుకే ఆ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు కసిరెడ్డి నారాయణరెడ్డి వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేయాలని భావించారు. బీఆర్ఎస్ పార్టీలో టికెట్ దక్కకపోవడంతో కొన్ని రోజులుగా అసంతృప్తితో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి హామీ టికెట్ హామీ దక్కడంతో అధికార పార్టీకి గుడ్ బై చెప్పేశారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని కలిసిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బాలాజీ సింగ్ కూడా గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో

..మిగతా 2 లో



## రాజకీయ పునరావాస కేంద్రంగా టీఎస్‌పీఎస్సీ

- పదవులు ఇవ్వలేనోళ్లకు కట్టబెట్టారు
- అర్హులను నియమించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు
- లీకేజీ జరిగినప్పుడే బోర్డును రద్దు చేయాల్సింది
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

..మిగతా 2 లో



## బాలాపూర్‌లో సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

..మిగతా 2 లో



# 50 వేల ఓట్ల మెజారిటీతో వీరేశం గెలవబోతున్నడు

**మొదటిపేజీ తరువాయి**

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నివాసంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయనను కలిశారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలతో కలిసి వీరేశం కోమటిరెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే ప్రతి సీటు అవసరం అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు భూములను అమ్మి.. కేసీఆర్ పథకాలకు పైసలు ఇస్తున్నారని ఆరోపించారు. దళిత బంధులో ఎమ్మెల్యేలు కమీషన్లు తీసుకుంటున్నారని స్వయంగా సీఎం కేసీఆరే అన్నారని గుర్తు చేశారు. టీఎస్ పీఎస్ సీలో సిట్ ఆఫీసర్ గా ఉన్న ఏఆర్ శ్రీనివాస్ ను బదిలీ చేశారని అన్నారు. సూర్యాపేటలో ఈసారి మంత్రి జగదీశ్‌రెడ్డికి డిపాజిట్ కూడా రాదని జోస్యం చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12కు 12 స్థానాలు కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగదీశ్ రెడ్డికి ఆయన అనుచర వర్గానికి డిపాజిట్లు కూడా రాకుండా చేస్తామని హెచ్చరించారు. గతంలో స్కూటర్ కూడా లేని మంత్రి జగదీశ్ రెడ్డి ఈ రోజు వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు.

కోమటిరెడ్డి సీఎం..సీఎం అంటూ నినాదాలు కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో వెంకట్‌రెడ్డి కార్యకర్తలను వారించారు. నకిరేకల్ లో వీరేశం ను గెలిపిస్తే..సీఎం అయినంత సంతోషిస్తా.. అన్నారు. కాంగ్రెస్ లో ఎవరు సీఎం అయినా ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో కార్యకర్తలు.. సీఎం బెడ్ రూమ్ లోకి వెళ్లే అంత స్వేచ్ఛ ఉంటుందన్నారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురించి మాట్లాడుతూ ''తాము దగ్గరుండి గెలిపిస్తే.. మమ్మల్ని దారుణంగా మాట్లాడుతుండు. మేము ఫస్ట్ జడ్పీటీసీ గా గెలిపిస్తే.. పెద్ద పదవి ఎందుకు అన్నాడు. తర్వాత ఎమ్మెల్యేగా గెలిపించాం.. ఒకటి కాదు రెండు సార్లు గెలిపించిన. ఇప్పుడు ఇష్టమున్నట్లు మాట్లాడుతుండు.'' అని లింగయ్య గురించి మాట్లాడటం వృథా అంటూ వెంకట్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. నకిరేకల్ లో రేపటి నుంచి ప్రచారం చేయాలని కార్యకర్తలకు వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. వేముల వీరేశంను గెలిపిద్దామని, కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని దిశానిర్ధేశం చేశారు. తనకు నల్లగొండ, నకిరేకల్ రెండు కళ్ల లాంటివని, వీరేశం కు అన్ని రకాలుగా అండదండలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇంతకాలం నకిరేకల్ లో పార్టీని బతికించిన వారిని తాను చూసుకుంటా. ఎవరూ అధైర్యపడొద్దని వెంకట్‌రెడ్డి భరోసా ఇచ్చారు.

**కోమటిరెడ్డి నాయకత్వంలో పని చేస్తా : వేముల**

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో పని చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని వేముల వీరేశం చెప్పారు. ఈ రోజు నుంచి కోమటిరెడ్డి డైరెక్షన్ లోనే పని చేస్తానని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు కోసం స్థానికంగా ఉన్న శ్రేణులను కలుపుకొని ముందుకెళ్తానన్నారు.

# నమో అంటే నమ్మించి మోసం చేయడం

**మొదటిపేజీ తరువాయి**

విశ్వవిద్యాలయం నెలకొల్పడంపై హామీలు గుప్పించారు. గతంలో ఈ హామీలన్నీ ఇచ్చినా.. మరోసారి పాలమూరులో జరిగిన సభా వేదికగా ప్రకటనలు చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఘాటుగా స్పందించారు. తెలంగాణ ప్రజలు జాతీయ స్థాయిలో అధికార మార్పు కోరుకుంటున్నారు. కేవలం రాష్ట్ర ప్రజలదే కాకుండా దేశ ప్రజలందరి కోరిక ఇదే అని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ స్టీరింగ్ సీఎం కేసీఆర్ చేతిలోనే ఉన్నది. కానీ బీజేపీ స్టీరింగ్ మాత్రం అదానీ చేతిలోకి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. కిసాన్ సమ్మాన్ పేరుతో రైతులకు నామ మాత్రమే ఇచ్చారు. కానీ చిన్న రాష్ట్రమైన తెలంగాణ 70 లక్షల మంది రైతులకు రూ.72 వేల కోట్లను నేరుగా ఖాతాల్లోకి వేసిందని చెప్పారు. తెలంగాణలో రైతు రుణమాఫీ జరగనే లేదని ప్రధాని మోడీ మాట్లాడటం మిలియన్ డాలర్ జోక్‌గా కేటీఆర్ అభివర్ణించారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలోనే ఒక కొత్త రాష్ట్రం రెండు సార్లు రైతుల రుణ మాఫీకి నడుం భిగించిందని అన్నారు. ఇలాంటి ఏకైక సందర్భంగా తెలంగాణలో మాత్రమే ఆవిష్కృతమైందని చెప్పారు. అన్నదాతల అప్పులు మాఫీ చేసిన రైతు ప్రభుత్వం మాదే అని పునరుద్ఘాటించారు. కార్పొరేట్ దోస్తులకు రూ.14.5 లక్ష కోట్ల మేర రుణాలను రద్దు చేసిన రైతు వ్యతిరేక ప్రభుత్వం మీది. కర్షకుల రక్తం కండ్ల జూసిన రైతు హంతక రాజ్యం మీదని ప్రధాని మోడీని కేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్ల పాటు విభజన హామీలు నెరవేర్చకుండా పాతరేసి.. మీ ఎన్నికల హామీలను కూడా గాలికి వదిలేసి ఓట్ల వేటలో ఇప్పుడొచ్చి మాట్లేదితే ఎవరూ నమ్మరని కేటీఆర్ అన్నారు. తెలంగాణలోని ప్రాజెక్టుల వల్ల చుక్క నీళ్లు రావడం లేదని అనడం మీ అవివేకానికి నిదర్శనమని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలో ఇప్పుడు సాగునీటి విప్లవం సాగుతోంది. మా రాష్ట్ర రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయలేక చేతులెత్తేసిన మీరా ఇక్కడి ప్రాజెక్టుల గురించి మాట్లాడేదని ప్రశ్నించారు. తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని కొనమంటే నూకలు తినమన్న మీ కేంద్ర పెద్దల అవమానకర మాటలు ఇప్పటికీ తెలంగాణ రైతులు మరచిపోలేదని అన్నారు. మీరు ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా ఇక్కడ ఏమీ నడవదు. తెలంగాణలో బీజేపీకి నూకలు ఎప్పుడో చెల్లిపోయాయని అన్నారు. నిన్న కాళేశ్వరం అయినా నేడు పాలమూరు ప్రాజెక్టు అయినా.. ప్రపంచ సాగు నీటి చరిత్రలోనే అతి గొప్ప మానవ నిర్మిత అద్భుతాలుగా నిలిచాయని చెప్పారు. ఈ రెండు ప్రాజెక్టులు భవిష్యత్ సాగునీటి రంగానికే సరికొత్త పాఠాలు బోధిస్తాయని అన్నారు. ఈ ప్రాజెక్టులపై మీ ఆరోపణలు అన్నీ పూర్తిగా అవాస్తవాలని కేటీఆర్ స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ కు మరో షాక్

**మొదటిపేజీ తరువాయి**

చేరుతున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మెదక్ డీసీసీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు.

**కల్వకుర్తి అసెంబ్లీ నుంచి బరిలోకి**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ తరపున పోటీ చేయాలని భావిస్తున్నారు. కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో కల్వకుర్తి నియోజకవర్గానికి సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు మరోసారి అవకాశం కల్పించారు. దీనికి తోడు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కసిరెడ్డి నారాయణరెడ్డి మధ్య కొంతకాలంగా విభేదాలున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి నారాయణరెడ్డి పోటీ చేయాలని భావించినా టికెట్ రాలేదు. జైపాల్ యాదవ్ కు అసెంబ్లీ టికెట్ ఇచ్చి, నారాయణరెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నారాయణరెడ్డికి ఎమ్మెల్సీగా ఎన్నుకున్నారు.

# రాజకీయ పునరావాస కేంద్రంగా టీఎస్‌పీఎస్సీ

**విశాలభారతి, హైదరాబాద్:** రాజకీయాల్లో పదవులు ఇవ్వలేని వారికి టీఎస్ పీఎస్సీలో పదవులు ఇచ్చారని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. అనర్హులకు పోస్టులు ఇవ్వడం వల్లే టీఎస్ పీఎస్సీలో అవకతవకలు జరుగుతున్నాయని మండిపడ్డారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకాల్లో అవకతవకలపై కాంగ్రెస్ ఉద్యమిస్తూనే ఉంటుందన్నారు. టీఎస్‌పీఎస్సీని ప్రభుత్వం రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చుకుందని ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన నిరుద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశంలో రేవంత్‌పాటు కోదండరామ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, విద్యార్థి, నిరుద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు. రాజకీయాల్లో పదవులు ఇవ్వలేని వారికి బోర్డు సభ్యులుగా నియమించారని రేవంత్ ఆరోపించారు. పేపర్ లీకేజీ జరిగినప్పుడే బోర్డును రద్దు చేసి అర్హులను నియమించి ఉంటే.. ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. నియామకాలు



చేపట్టాల్సిన బోర్డులోనే శాశ్వత నియామకాలు లేవన్నారు. ఈ నిర్లక్ష్యానికి కారణం సీఎం కేసీఆర్ కాదా? అని రేవంత్ ప్రశ్నించారు. సరియైన విధానంలో పరీక్షలు నిర్వహించకపోవడంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టని వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో కరప్షన్.. కమీషన్

**మొదటిపేజీ తరువాయి**

వ్యవస్థగా మార్చారని మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు.

**మోదీ గ్యారంటీ పై నమ్మకం ఉంచండి**

''ఇక్కడకు వచ్చేముందు స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నాను. పరిశుభ్రత కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని కోరుతున్నా. దేశ ప్రజలు పరిశుభ్రతను ప్రజాందోళనగా మార్చారు. దేశంలోని ప్రతిమూల పరిశుభ్రత ఉద్యమంలా సాగింది. తెలంగాణ ప్రజలకు ఈరోజు శుభదినం. స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో భాగంగా 13,500 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. 2014 కన్నా ముందు 2,500 మేర జాతీయ రహదారులు ఉంటే.. మా పాలనలో తెలంగాణలో 2500 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులను నిర్మించాం. తెలంగాణలో మా ప్రభుత్వం లేకపోయినా 10 వేల కోట్లు రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఆదుకున్నాం. దేశంలో జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసి పసుపు రైతులను ఆదుకుంటాం. ములుగులో 900 కోట్ల రూపాయల ఖర్చుతో సమ్మక్క సారక్క జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నాం'' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**రాణిరుద్రమ పుట్టిన నేల ఇది..**



తెలంగాణలో యువతకు ఉపాధి కల్పించేందుకు అనేక పనులు ప్రారంభించామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ''తెలంగాణలో అవినీతి రహిత, పారదర్శక ప్రభుత్వం రావాలి. నాలుగేళ్లలో తెలంగాణ ప్రజలు బీజేపీని బలోపేతం చేశారు. అబద్ధపు వాగ్దానాలు కాదు.. క్షేత్రస్థాయి పనులు తెలంగాణకు కావాలి. రాణిరుద్రమ పుట్టిన నేల తెలంగాణ. చట్టసభల్లో మహిళల ప్రాధాన్యత పెరుగుతోంది. రానున్న రోజుల్లో మహిళ భాగస్వామ్యం పెరుగుతోంది. ఢిల్లీలో ఒక అన్న ఉన్నారనే విషయం.. తెలంగాణ అక్కచెల్లెళ్లకు తెలుసు. మహిళలకు ఎలాంటి గ్యారెంటీ లేకుండా..ముద్రా రుణాలు అందిస్తున్నాం. పేదలకు ఇళ్లు, ఉచితంగా గ్యాస్ అందిస్తున్నాం. మహిళల జీవితాన్ని మెరుగు పరిచేందుకు ఎన్నో చర్యలు చేపట్టాం. దేశవ్యాప్తంగా అన్నదాతలను మేం గౌరవిస్తున్నాం. వారి కష్టానికి తగిన ప్రతిఫలాన్ని అందిస్తున్నాం. తెలంగాణ రైతులకు కనీస మద్దతు ధర కింద రూ.27 వేల కోట్లు ఖర్చు చేశాం. గతంతో పోల్చితే ఈ మొత్తం 8 రెట్లు ఎక్కువ. నగదును నేరుగా రైతులు ఖాతాల్లో వేస్తున్నాం. సాగునీటి కాలువలు ఏర్పాటుచేశామని.. తెలంగాణ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. కాలువలు ఉన్నా వాటిలో నీరు ఉండదు. రైతు పథకాల పేరుతో తెలంగాణ సర్కారు అక్రమాలకు పాల్పడుతోంది. తెలంగాణ రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. రుణమాఫీ అమలు కాకపోవడంతో రైతులు ప్రాణాలు తీసుకున్నారు. తెలంగాణలో మా ప్రభుత్వం లేకున్నా.. రైతుల సంక్షేమం కోసం ఎన్నో చర్యలు చేపడుతున్నాం. రైతుల కోసం రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభించాం.

**కారు స్టీరింగ్ వేరే వాళ్ల చేతిలో ఉంది**

తెలంగాణ కోసం కీలక ప్రకటన చేశా. 2014తో పోల్చితే ప్రస్తుతం 2 రెట్లు ఎక్కువ.. పసుపు ఎగుమతి చేస్తున్నాం. గోల్డెన్ స్పైస్ పసుపు కోసం ప్రత్యేక బోర్డు ఇప్పటివరకు లేదు. పసుపు కోసం ఇప్పుడు బోర్డు ఏర్పాటుచేస్తున్నాం. పసుపు బోర్డుతో తెలంగాణకు ఎంతో మేలు జరుగుతుంది. ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద రూ.10 వేలు కోట్లు అందించాం. బీజేపీపై ప్రజల ప్రేమ చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్(BRS)కు నిద్రపట్టదు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలకు ఎంతో ప్రత్యేకత. తెలంగాణకే ప్రత్యేకమైన బిద్రీ కళకు అందరూ ముగ్ధులవుతారు. G20 సమావేశాల్లో దక్షిణాఫ్రికా అధ్యక్షుడికి బిద్రీ కళాఖండం అందించా.చేతివృత్తుల వారిని ఆదుకునేందుకు పీఎం విశ్వకర్మ యోజన తీసుకొచ్చాం.' అంటూ మోడీ చెప్పుకొచ్చారు.

# జానయ్యపై అక్రమ కేసుల వెనుక మంత్రి హస్తం

- **బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**
- **కాందీశీకుల భూములు కబ్జాకు జగదీశ్ రెడ్డి యత్నం**
- **సూర్యాపేట, దుబ్బాక నుంచి భారీగా బీఎస్పీలో చేరిక**

**విశాల భారతి, హైదరాబాద్:**
నల్లగొండ జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ (డీసీఎంఎస్), బీసీ నేత వట్టే జానయ్య యాదవ్ పై అక్రమ కేసులు వెనుక విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి హస్తం ఉన్నట్లు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వట్టే జానయ్య యాదవ్ సతీమణి రేణుక, మాతృమూర్తి ఐలమ్మ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, 500 మందితో బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానయ్యపై భూకబ్జాలు చేశారంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆయనేమైనా కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో భూములు అడిగారా? మంత్రి జగదీశ్వర్ రెడ్డి విద్యుత్ కొనుగోలు కుంభకోణంలో వాటా అడిగారా అని ఘాటుగా ప్రశ్నించారు.జానయ్య యాదవ్ పై అక్రమ కేసులు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాలకు చెందిన నాయకులను రాజకీయంగా ఎదగకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ఆదిపత్య వర్గాలు భూములు కబ్జా చేస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారం అవుతుంది. బీసీ కులాలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తే నేరమవుతుందా అని ప్రశ్నించారు. యాదవుల



పవిత్ర పండగ సదర్‌ఉత్సవాలు నిర్వహిస్తే మంత్రి కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. చౌటుప్పల్ పరిధిలోని దండు మల్కాపూర్ లో రూ.600 కోట్లు విలువైన కాందీశీకుల భూములు కబ్జా వెనుక మంత్రి హస్తం ఉన్నట్లు ఆరోపించారు. కాందీశీకుల భూములను కాపాడినందుకే నాటి యాదాద్రి భువనగిరి కలెక్టర్ పమేలా సత్పతిని ప్రభుత్వం బదిలీ చేసిందని ఆరోపించారు. పోలీస్ అధికారులు మంత్రి చేతుల్లో కీలు బొమ్మలుగా మరారని ఆరోపించారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే జానయ్యపై మంత్రి ప్రోద్బలంతో అక్రమ కేసులు నమోదు చేశారని అన్నారు. బీఆర్ఎస్ నేతల భూ కబ్జాలపై ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆధిపత్య పాలకులను ఓడించాలన్నారు. గతంలో ఆయనను చంపేందుకు మంత్రి రూ. కోటి సుపారీ చెల్లించారని ఆరోపించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకకు చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ నేతలు సుమారు 100 మందికి పైగా జిల్లా అధ్యక్షుడు ఈఆర్‌మోహన్ సమక్షంలో బీఎస్పీలో చేరారు.



పార్టీలో చేరిన వారిలో మల్లన్న గుట్ట గుడి మాజీ చైర్మన్ సల్కం మల్లేష్ యాదవ్ తదితరులు ఉన్నారు. వీరందరికీ పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాగిల్ల దయానంద్ రావు, ప్రధాన కార్యదర్శి విజయ్ ఆర్య, కోశాధికారి సెరోల్ల ఎల్లన్న,కార్యవర్గ సభ్యులు దయాకరన్ మౌర్య, జిల్లా అధ్యక్షులు బుడిగే మల్లేష్ యాదవ్, చంద్ పాష,భూక్యా కాంత, లపద్మ, సైదమ్మ, వెంకన్న, లఅంజయ్య సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షులు జింక సంజీవ్,అసెంబ్లీ ఇంచార్జ్ అనాజీపుర్ సంజీవ్,ఎడ్ల శంకర్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదంలో ఒకరు, గుండెపోటుతో మరొకరు

**వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి**

**చిట్యాల,విశాలభారతి:** నార్కట్ పల్లి మండలం కమ్మగూడెం చెందిన గొట్టిపాటి రంజిత్ కుమార్(24) కమ్మగూడెం నుండి AP23J9221 నెంబర్ గల బైక్ పై నార్కట్పల్లికి వెళుతుండగా మార్గమధ్యలో చిట్యాల మండలం పరిధిలో గల ఎలికట్టే గ్రామ శివారులో సుమారు 9.30ని.లకి తన బైకును అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వలన ముందు టైరు పగిలి అదుపుతప్పి రోడ్డు పక్కన రాతి కడీలకి తగిలి తలకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లుగా వైద్యులు ధృవీకరించారు. మృతిని తండ్రి ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు.

**గుండెపోటుతో మరొకరు..**

యాదాద్రి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామానికి చెందిన మాదాసు జూలియన్ (63) (వికలాంగుడు) తన పెన్షన్ డబ్బుల కోసం నల్లగొండ జిల్లా కెతేపల్లి కి బయలుదేరాడు.మార్గ మధ్యలో చిట్యాలలో ఆగి ఆర్టీసి బస్టాండ్ లో బాత్రూం కి వెళ్ళగా అక్కడే గుండెపోటు రావడంతో మృతి చెందడం జరిగింది. మృతుని అల్లుడు పసల ఆరోగ్యయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు.

# బాలాపూర్‌లో సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

**విశాల భారతి, హైదరాబాద్:**



వస్త్రాభరణాలకు పేరెన్నికగన్న సీఎంఆర్ షాపింగ్ మాల్ హైదరాబాద్ నగరంలో మరో ప్రతిష్ఠాత్మకమైన బ్రాంచ్ ఏర్పాటు చేసింది. ఆదివారం బాలాపూర్‌లో ఈ షోరూంను ప్రారంభించింది. ఈ షోరూంను ప్రముఖ సినీనటి, మహానటి ఫేం కీర్తి సురేశ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎంఆర్ షాపింగ్ ఎండీ ఆళ్లక సత్యనారాయణ మాట్లాడుతూ విలాసవంతమైన షాపింగ్ అనుభవాలతో సంప్రదాయ, భవిష్యత్ డిజైనర్ డ్రెస్ మెటీరియల్‌స్‌ను తమ షాపింగ్‌మాల్‌లో అందుబాటులో ఉంచామన్నారు. 4 దశాబ్దాలుగా అద్భుతమైన కృషి ఫలితంగా స్ఫూర్తిదాయకంగా సీఎంఆర్ వృద్ధి చెందిదని చెప్పారు. దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ శ్రేణి వస్త్రశ్రేణి సంస్థగా హోల్ సేల్ ధరలకే వినియోగదారులకు సేవలందిస్తున్నామని తెలిపారు. బాలాపూర్ ప్రాంత వాసుల నుంచి వస్తున్న ఆదరణ, విశ్వాసం గుర్తించి వారికి చేరువలో ఓ మాల్ ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఇక్కడ ఈ బ్రాంచ్‌ను ఏర్పాటుచేశామని వివరించారు. ఎల్లవేళలా వినియోగదారులకు అత్యుత్తమ సేవలను అందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. బాలాపూర్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల వారు ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ లో గంటల తరబడి ప్రయాణాలు చేసి సిటీకి వెళ్లి షాపింగ్ చేయవలసిన అవసరం లేకుండా లోకల్‌గానే 5 అంతస్థుల బిల్డింగ్‌లో ప్రతి ఫ్లోర్ 25,000 వేల చదరపు అడుగులలో కుటుంబం అంతా షాపింగ్ ఒకే చోట చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. పట్టు, ఫ్యాన్సీ, హై ఫ్యాన్సీ, చుడీదార్స్, వెస్ట్రన్ వేర్, బెడ్ షీట్స్, మెన్స్ బ్రాండెడ్, కిడ్స్ వేర్ తో సహా ఒక్కో విభాగానికి ఒక్కో అంతస్తు కేటాయిస్తూ ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ షాపింగ్ అనుభూతిని కలిపిస్తూ మార్కెట్ ధరల కన్నా తగ్గింపు ధరలకు విక్రయిస్తున్నామని చెప్పారు. ఈ షాపింగ్ మాల్ ద్వారా మరో 300 మందికి ఉపాధి కల్పిస్తున్నామని సత్యనారాయణ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ వేడుకను సూపర్ సక్సెస్ చేసినందుకు కస్టమర్లు, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.





# నల్గొండ టికెట్ భూపాల్‌రెడ్డికి ఇచ్చి..

# బీఆర్ఎస్‌ను ఆగం చేయొద్దు

- ఆయనకు పదవీ అహంకారం పెరిగిపోయింది..
- నియోజకవర్గ ప్రజలకు పూర్తిగా దూరం అయిండు..
- ఇప్పటికైనా సీఎం కేసీఆర్, కేటీఆర్ పునరాలోచించాలి
- నాకు టికెట్ ఇస్తే ధర్మ భిక్షం చరిత్ర రిపీట్ చేస్తా
- ఒక వేళ ఇవ్వకున్నా స్వతంతంత్రంగా నిలిచి గెలుస్తా..
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు యాదవ్



**నల్గొండ, విశాల భారతి:** నియోజకవర్గంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆగడాలు మితి మీరిపోయాయని, బీఆర్ఎస్ అభ్యర్థుల లిస్టులో పేరు ప్రకటించినప్పటికీ బీఫాం ఇచ్చే విషయంలో పార్టీ హైకమాండ్‌పునరాలోచించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఆర్‌కేఎస్‌ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ కోరారు. మళ్లోసారి 'కంచర్ల'కు టికెట్ ఇచ్చి నియోజకవర్గంలో పార్టీని ఆగం చేయొద్దని అధినేత కేసీఆర్, కేటీఆర్ లకు విజ్ఞప్తి చేశారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని పిల్లి రామరాజుయాదవ్ క్యాంప్ ఆఫీస్‌లో ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామరాజు యాదవ్‌మాట్లాడుతూ.. అక్టోబర్ 2న రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి నల్గొండ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా పలు అంశాలను వారి దృష్టికి తెస్తున్నానన్నారు. ఎమ్మెల్యే గా గెలిచిన ఐదేండ్ల కాలంలోనే భూపాల్ రెడ్డిలో మితిమీరిన అహంకారం పెరిగిపోయిందని, ప్రజలు తమ కష్టాలను చెప్పుకుందామని వెళ్తే , పరిష్కరించకుండా వారిపై నోటి దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. అధికార మదంతో పార్టీ క్యాడర్‌ను కూడా లెక్కచేయని పరిస్థితి ఉందన్నారు. దీంతో క్యాడర్‌కూడా ఎమ్మెల్యే అంటే చీదరించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. నల్లగొండ పట్టణానికి ప్రభుత్వం వందల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు కేటాయిస్తున్నా.. ఏ ఒక్క కౌన్సిలర్ కు కూడా ఎమ్మెల్యే చిన్న కాంట్రాక్టు ఇవ్వని దుస్థితి దాపురించిందన్నారు. సొంత పార్టీ కౌన్సిలర్లను పక్కనపెట్టి పక్క పార్టీ కౌన్సిలర్ల వార్డులకు ఫండ్స్ కేటాయిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ ఇద్దరూ ప్రతిపక్ష పార్టీలోని వారి సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్లతోనే మిలాఖత్ అయ్యి నిధులు కేటాయిస్తున్నారన్నారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధిలో సొంత పార్టీ కౌన్సిలర్లకు భాగస్వామ్యం లేకుండా చేశారన్నారు. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్‌కుమ్మక్కు అయ్యి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ , వారు అభివృద్ధి చెందుతూ, అధికార పార్టీ కౌన్సిలర్లకు పంగ నామాలు పెట్టారో లేదో మంత్రి కేటీఆర్ రిపోర్ట్ తెప్పించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**మంత్రి జగదీశ్‌రెడ్డికి కూడా తెలుసు..**

**ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మీద నియోజకవర్గంలో వ్యతిరేకత ఉన్న విషయం జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డికి కూడా తెలుసు అని రామరాజు యాదవ్‌అన్నారు. 'కేటీఆర్ గారు.. వంద సర్వేలు చేయించండి.. భూపాల్ రెడ్డి గెలువడు అనే వస్తది.. అయినా మళ్లీ సర్వే చేయించండి. పునరాలోచన చేయండి. భూపాల్ రెడ్డి, పిల్లి రామరాజు ఇద్దరిపై నల్గొండ జిల్లా కేంద్రం మీడియాను, జిల్లా ఉన్నతాధికారులను, ఇంటలిజెన్స్‌విభాగాన్ని, మేధావులు, మీకు నచ్చిన అందరి అభిప్రాయాలను తీసుకోండి. ప్రజలు ఎటువైపు ఉన్నారని రిపోర్ట్ వస్తది. అప్పుడే రామరాజు యాదవ్‌కు బీఫామ్ ఇవ్వండి' అని పేర్కొన్నారు. 'నేను టికెట్ అడగడంలో న్యాయం ఉంది. ప్రజల హృదయాల్లలో తాను ప్రేమను సంపాదించుకుంటే, భూపాల్ రెడ్డి ద్వేషాన్ని సంపాదించుకున్నాడు. ఒక వేళ మీరు బీ ఫాం ఇవ్వకున్నా.. ప్రజల ఆశీస్సులతో ప్రజాక్షేత్రంలో పోటీలో ఉంటా' అని స్పష్టం చేశారు. పిల్లి రామరాజు.. జిల్లా ప్రజల్లో చెరగని ముద్ర వేసిన కమ్యూనిస్టు యోధుడు, నల్గొండ మాజీ ఎంపీ ధర్మ భిక్షం చరిత్రను వందశాతం పునరావృతం చేస్తాడన్నారని ధీమా వ్యక్తం చేశారు. నల్లగొండ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.**

**క్యాడర్‌పై నోటి దురుసు..**

బీఆర్ఎస్‌పార్టీకి నియోజకవర్గంలో ఇద్దరు జడ్పీటీసీలు ఉంటే.. వారిద్దరిపై నోటి దురుసు చూపిస్తూ.. ఇష్టారాజ్యంగా దూషించడమే తప్పా.. ఏనాడు గౌరవించలేదన్నారు. నియోజకవర్గంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను ఏనాడు పట్టించుకోలేదన్నారు. పట్టించుకోకపోవడమే కాకుండా ఏదైనా పని కోసం వస్తే వారిని అడ్డగోలుగా తిట్టిన విషయాన్ని గుర్తు చేశారు. న్యాయం, అన్యాయం చూడకుండానే పోలీసులను తన కనుసన్నల్లో ఆడించుకుంటూ ఎంతో మంది సొంత పార్టీ వారినే వేధించి, పోలీసులతో కొట్టించిన సందర్భాలు ఉన్నాయన్నారు. పోలీసులు కేసు బుక్ చేయలేమన్నా.. వారిని మందలించి బలవంతంగా కేసులు పెట్టించారని రామరాజుయాదవ్‌ఆరోపించారు. సీఎం కేసీఆర్‌నల్గొండ జిల్లాను ఫండ్స్‌కేటాయించాలని అభివృద్ధి చేస్తుంటే, భూపాల్ రెడ్డికి నియోజకవర్గంలో ఎందుకు ఆదరణ తగ్గుతుందో కేటీఆర్ పునరాలోచన చేయాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌అధికారంలో ఉండడంతోనే ఈ నియోజకవర్గ పార్టీ ద్వితీయ శ్రేణి లీడర్లు కూడా ఎమ్మెల్యే విషయంలో నామ్‌కే వాస్తేగా.. వ్యవహరిస్తున్నారని, వారు లోపల అసంతృప్తి గూడుకట్టుకుని ఉందన్నారు. భూపాల్‌రెడ్డిపై సొంత పార్టీలోని వ్యతిరేకతను కేటీఆర్ గమనించాలన్నారు. ప్రజాక్షేత్రంలో ఉన్న నాయకుడు ఎందుకు ప్రజాధరణ కోల్పోయాడో మంత్రి కేటీఆర్ పునరాలోచన చేయాలని కోరారు.



# అభివృద్ధికి కేరాఫ్ తెలంగాణ

- ఉమ్మడి పాలనలో రంగారెడ్డి జిల్లాపై వివక్ష
- రాష్ట్రంలో 10వేల మెడికల్ సీట్లు
- సొంత నిధులతో 36 మెడికల్ కాలేజీల ఏర్పాటు
- కందుకూరులో మెడికల్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి



**హైదరాబాద్,విశాలభారతి:** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ మారిందని, విపక్షాల మాటలకు విలువ లేదని, కేసీఆర్ మాటకు తిరుగులేదని మంత్రి హరీశ్‌రావు అన్నారు. రంగారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి హరీశ్‌రావు పాల్గొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరులో మెడికల్ కళాశాల నిర్మాణానికి మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఉమ్మడి పాలనలో వివక్షకు గురైన రంగారెడ్డి జిల్లా కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో 10వేల మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా కేంద్రం ఏర్పాటు చేసినవి 157 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిందని.. ఇందులో ఒక్క మెడికల్ కాలేజీ కూడా తెలంగాణకు ఇవ్వలేదన్నారు. కేసీఆర్ సొంత నిధులతో 36 మెడికల్ కాలేజీలను కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. మళ్లీ బీఆర్ఎస్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.అనంతరం మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో కుల సంఘాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు.



# టీడీపీ, జనసేన కూటమిదే అధికారం

- నిరుద్యోగుల సమస్యలు మేం పరిష్కరిస్తాం
- జగన్ మోహన్ రెడ్డిని రానివ్వం
- మెగా డీఎస్సీ నిర్వహిస్తాం
- ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలనివ్వను
- అవనిగడ్డ సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్





**విశాలభారతి, ఏపీ బ్యూరో:** వచ్చే ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి వచ్చేది టీడీపీ జనసేన కూటమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గత ఎన్నికల్లో జగన్ వ్యతిరేక ఓటును చీలనిచ్చి తప్పు చేశానని.. ఈ సారి ఆ తప్పు చేయనని పేర్కొన్నారు. వైసీపీ పతనం మొదలైందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. సీఎం జగన్ ఓడిపోవడం ఖాయమని, తాము అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత తప్పిదాలు జరగనివ్వమని, ఓట్ల చీలిక రానివ్వమని అన్నారు. తమ కూటమి అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, మెగా డీఎస్సీ అభ్యర్థులకు అండగా ఉంటామన్నారు. మద్యపాన నిషేధం నుంచి డీఎస్సీ వరకు జగన్ మాట తప్పారని, వైసీపీని గద్దె దించడమే జనసేన లక్ష్యమని తేల్చిచెప్పారు. నాలుగో విడత వారాహి విజయాత్రలో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో అవనిగడ్డలో పవన్ కళ్యాణ్ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఓట్లు చీలిపోవడం వల్ల ఐదేళ్ల విలువైన కాలం పోయిందని, ఈసారి అలా కానివ్వనని అన్నారు. ఏపీ భవిష్యత్ కోసమే ఓట్లు చీలనివ్వనని చెప్పానని, ప్రత్యేక హోదా కోసం ప్రధానితో విబేధించానని అన్నారు. వచ్చే ఎన్నికలు కురుక్షేత్ర యుద్ధమని జగన్ అంటన్నారని, కురుక్షేత్ర యుద్ధంలో మేం పాడవులమని, మీరు కౌరవులని అన్నారు. 30వేలకుపైగా టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని అంటున్నారని, 2018 నుంచి డీఎస్సీ ప్రకటన రాలేదన్నారు. ఎన్నికల సమయంలో డీఎస్సీ వేస్తామని జగన్ హామీ ఇచ్చి మరిచారని పవన్ విమర్శలు గుప్పించారు.



# పేపర్ల లీకేజీకి ప్రధాన కారకులు కేసీఆర్, కేటీఆరే

- బీఎస్పీ స్టేట్ చీఫ్ డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- గ్రూప్ -I ప్రిలిమ్స్ మెరిట్ లిస్ట్ కేటీఆర్ కు ఎలా వచ్చింది?
- టీఎస్‌పీఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేయాలి

**విశాల భారతి, హైదరాబాద్:**
టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీకి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ లే ప్రధాన కారకులని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని కోరుతూ ఆదివారం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ కనుసన్నల్లోనే టీఎస్పీఎస్సీ పరీక్షా పేపర్లు లీక్ చేసి, వేల కోట్ల రూపాయలకు అమ్ముకొని 35 లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. టీఎస్పీఎస్సీ చైర్మన్, బోర్డు మెంబర్లకు ఏ మాత్రం నైతిక విలువలున్నా బోర్డు నుంచి స్వచ్ఛందంగా వైదొలగాలని డిమాండ్ చేశారు. గత అక్టోబర్ లో జరిగిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ మెరిట్ లిస్ట్ మంత్రి కేటీఆర్ చేతికి ఎలా వచ్చిందో నిరుద్యోగులకు సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ వెంటనే మంత్రివర్గ తీర్మానం చేసి చైర్మన్, సభ్యులపై గవర్నర్, రాష్ట్రపతి కార్యాలయానికి పంపాలని డిమాండ్ చేశారు.16 పేపర్ల లీకేజీలో దర్యాప్తు జరుపుతున్న సిట్ రిపోర్ట్ వివరాలు ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఏ విద్యార్థుల ప్రాణ త్యాగాల వల్ల తెలంగాణ వచ్చిందో అదే విద్యార్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రద్దు కోసం రోడ్లెక్కి ఉద్యమాలు చెయ్యాల్సి రావడం దురదృష్టకరమన్నారు. పది లక్షల నుంచి కోటి రూపాయలకు బ్లాక్ మార్కెట్లో పేపర్లు అమ్ముకున్న దొంగలకు ముఖ్యమంత్రి వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన టిఎస్పీఎస్సీ చైర్మన్ ఒక గంట కూడా కుర్చీలో కుర్చీలో కోసునే అఅవకాశం లేదని డిమాండ్ చేశారు.రెండో సారి నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలో 258 ఓఎంఆర్ షీట్లు అదనంగా ఎలా వచ్చాయని చైర్మన్ కు ప్రశ్నించారు.టీఎస్పీఎస్సీ రద్దు అయితే తప్ప,నిరుద్యోగులకు న్యాయం జరగదని అన్నారు. తక్షణమే కొత్త బోర్డు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# దసరాకు 5265 ప్రత్యేక బస్సులు

- అక్టోబర్ 13 నుంచి 25 తేది వరకు ఏర్పాటు
- ప్రత్యేక బస్సుల్లోనూ సాధారణ చార్జీలే
- ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం
- టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వెల్లడి

**హైదరాబాద్,విశాలభారతి:** దసరా, బతుకమ్మ పండుగలకు ఊరెళ్లే ప్రయాణికులకు టీఎస్‌ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలను చేర్చేందుకు వీలుగా 5,265 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసినట్టు టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. అక్టోబర్ 13 నుంచి 25వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉండనున్నాయి. ఈ ప్రత్యేక బస్సుల్లో 536 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించారు. అక్టోబర్ 22న సద్దుల బతుకమ్మ, 23న మహర్నవమి 24న దసరాకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో .. ఆయా రోజుల్లో అవసరాన్ని బట్టి మరిన్ని ప్రత్యేక బస్సులను నడుపుతామని తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాష్ట్రం నలుమూలలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలకు ప్రత్యేక బస్సులు నడుస్తాయని టీఎస్‌ఆర్టీసీ ఎండీ వెల్లడించారు. మరోవైపు, ప్రత్యేక బస్సులకు సాధారణ ఛార్జీలనే సంస్థ వసూలు చేయనున్నట్టు సజ్జనార్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ప్రధాన బస్టాండ్‌లైన ఎంజీబీఎస్, జేబీఎస్‌లతో పాటు ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే కేపీహెచ్‌బీ కాలనీ, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఉప్పల్ బస్టాండ్, దిల్ సుఖ్ నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడిపించనుంది. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం టీఎస్ ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040 69440000, 04023450033ను సంప్రదించాలని ఆర్టీసీ ఎండీ సూచించారు.

# బడుగుల రాజ్యాధికారమే నా ధ్యేయం

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్
- పరిగిలో ఘనంగా పండుగల సాయన్న విగ్రహావిష్కరణ
- హాజరైన మాజీ మంత్రి ఈటల రాజేందర్, కాసాని వీరేశ్, బిత్తిరి సత్తి



**పరిగి, విశాల భారతి :**
పరిగి పెత్తందార్ల గుండెల్లో ఆనాడే రైళ్లు పరిగెత్తించానని, వాళ్ల వెన్నులో వణుకు పుట్టించానని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఆదివారం పండగల సాయన్న, కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పరిగి-హైదరాబాద్ బీజాపూర్ హైవే రోడ్డు పక్కన వేలాది మంది ముదిరాజ్ మధ్య కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జెండాను, పండగల సాయన్న, క్రిష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కంటే ముందుగా బిత్తిరి సత్తి తనదైన శైలిలో మాట్లాడుతూ ఆకట్టుకున్నాడు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులంతా ఏకమై పండుగల సాయన్న విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం టీడీపీ రాష్ట అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాసాని వీరేశ్‌బాబు ముదిరాజ్ తో కలిసి అక్కడి నుంచి వేలాది మందితో భారీ ర్యాలీగా శారదా గార్డెన్స్‌కు చేరుకున్నారు. సభా వేదికపై కళాకారులు ఆటపాటలతో అలరించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులతోపాటు బీసీ, బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి ఆనాడు పెత్తందార్ల దొరల గుండెల్లో రైళ్లు పరగిగెత్తించానన్నారు. ఇప్పటికైనా మించి పోయింది ఏమీ లేదని ముదిరాజ్ కులస్తులు అంతా ఏకమై బీసీ, బడుగు, బలహీన వర్గాలతో కలుపుకొని పోయి పెత్తందారులకు చెర నుంచి రాజ్యాధికారాన్ని లాగేసుకుందామని పిలుపునిచ్చారు. టీడీపీ పార్టీ నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ, బడుగు, బలహీన వర్గాల వారికే టికెట్లు కేటాయిస్తానని తెలియజేశారు. ఆసక్తి ఉన్నవారు తప్పకుండా పార్టీలో చేరితే అవకాశం ఇస్తామంటూ సూచించారు. అనంతరం కాసాని వీరేష్ మాట్లాడుతూ టీడీపీ రాష్ట అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆనాటి నుంచి కళలు కంటున్న రాజ్యాధికారం కోసం మనమంతా ఏకం కావాల్సిన అసరం ఎంతైనా ఉందన్నారు. ఆ అవకాశం త్వరలో మన ముందుకు రాబోతుందన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా మన ముదిరాజ్ బిడ్డలతో పాటు, బీసీ బడుగు, బలహీన వర్గాల వారికే ఓటు వేసి మనల్ని మనం గెలిపించుకోవాలంటూ పిలుపునిచ్చారు. మాజీ మంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులంతా ఐక్యమై పోరాడి రాజ్యాధికారం దిశగా కృషి చేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మాట్లాడుతూ పార్టీలను పక్కన బెట్టి ముదిరాజ్ ఐక్యతకు కృషి చేయాలన్నారు. పరిగి గడ్డపై మున్సిపల్ చరిత్రలో తొలి చైర్మన గా నాకు అవకాశం రావడం ముదిరాజ్ బిడ్డగా గర్విస్తున్నానన్నారు. బిత్తిరి సత్తి మాట్లాడుతూ పరిగి గడ్డపై ముదిరాజు రాజ్యాధికారానికిపై మనమంతా పనిచేయాలన్నారు. టీడీపీ పార్టీ నుంచి కాసాని వీరేశ్ ని పరిగి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంచెంద్రయ్య, డాక్టర్ జగన్మోహన్, హన్మంతు ముదిరాజ్, శాంతిబాయి, బీఎస్ ఆంజనేయులు ముదిరాజ్, నాగేశ్వర్, మాణిక్యం, పర్యమోని బాబయ్య,మధుసూదన్ ముదిరాజ్, శ్రీశైలం, రవి తదితరులు పాల్గొన్నారు. పండగల సాయన్న కుటుంబీకులు, పండగ సాయన్న చరిత్రను తెలిపిన వారికి శాలువా పూజలమాలలతో ఘనంగా సత్కరించారు.

# వర్షపు నీటితో రోడ్లు జలమయం




**భద్రాచలం, విశాల భారతి:** భద్రాచలం పట్టణం లోని చర్ల రోడ్డు హైవే రహదారి చినుకు పడితే రోడ్డు జలమయం అవటం పరిపాటిగా మారింది హైవే రహదారిపై వస్తున్న బాటసారిలకు వాహనదారులకు ఆటంకంగా మారింది. ప్రతి సంవత్సరం ఇలానే చినుకు పడితే రహదారి మొత్తం జలమయం అవటం వలన తీవ్ర మైన సమస్యగా మారింది దీనికి కారణం పైనుండి వస్తున్న వరద సరైనటువంటి డ్రైనేజీలు లేకపోవడం వలన వరదంతా రోడ్డుపైకి వచ్చి మోకాలు లోతు పైగా నీరు వచ్చి చేరుతుంది గతంలో ఇల్లు నిర్మించకపోవడం వలన వరదంతా పల్లపు ప్రాంతానికి వెళ్ళేది కానీ ఇప్పుడు రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద భవనాలు నిర్మించడం వలన డ్రైనేజీ ని కూడా ఆక్రమించి కట్టుకోవడం వలన నీళ్లు పోవడానికి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్లే నీళ్లన్నీ రోడ్డుపైకి వచ్చి చేరుతున్నాయని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు పైనుండి వచ్చే వివిధ కాలనీలో నీళ్లు వర్షపు నీరు ఒక దగ్గరికి చేరడం వలన వరద తీవ్రత ఎక్కువగా ఉంటుందని స్థానిక ప్రజల అంటున్నారు గతంలో పైనుండి కిందిదాకా పెద్ద కాలువ ఉండేదని ఆ కాల్వ వెంబడి ఎంత నీరైనా కిందికి పోయేదని ఆ కాలువ ఇప్పుడు కనుమరుగైపోయిందని నాలుగు చినుకులు పడితే రోడ్డంతా జలమయం అవుతుందని ప్రజానీకం తెలుపుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్ల రోడ్డు నందు ఉన్న పెద్ద కాలువను పునరుద్ధరించాలని నీళ్లు నిలువ లేకుండా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రజానీకం కోరుతున్నారు.



# స్వార్థ రాజకీయాలకు స్వస్తి పలకాలి

- కమర్షియల్ ఓటు బ్యాంకుకు చెక్ పెడుదాం
- గెలిచినా, ఓడినా ప్రజల శ్రేయస్సు కోరుకుంటా..
- డాక్టర్ గుమ్మడి అనురాధ

**ఇల్లందు, విశాల భారతి:** స్వార్థ రాజకీయాలకు స్వస్తి పలుకుతామని ఉస్మానియ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇల్లందు ఇండిపెండెంట్ అభ్యర్థి గుమ్మడి అనురాధ అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 2004 నుండి నాయకులు స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని వాటికి స్వస్తి పలికే సమయం ఆసన్నమైందని అన్నారు. విద్యార్థి దశ నుండే ఎన్నో ఉద్యమాలు రాబోయే ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ప్రజలకు ఓటుకు.. నోటు రాజకీయాలకు దూరంగా ఉండే విధంగా అవగాహన కలిపిస్తామని అన్నారు.గెలిచినా,ఓడినా ప్రజల శ్రేయస్సు కోరుకుంటానని అన్నారు. ఇక నుంచి ప్రజల చెంతకు ప్రత్యక్షంగా వెళ్లి అన్ని సమస్యలను అడిగి తెలుసుకుంటానని అన్నారు.ఓ విద్యావంతురాలుగా,ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రజలందరూ ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు .ఈ క్యాంపు కార్యాలయాన్ని గుమ్మడి నరసయ్య బయోపిక్ మూవీ డైరెక్టర్ పరమేశ్వర్ ప్రారంభించగా,తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుగులోతు రమేష్,రామ నాయక్ తదితరులు పాల్గన్నారు.

# సంఘం అభివృద్ధి కృషి చేస్తా

**పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు**



**నడిగూడెం, విశాలభారతి :** తెలంగాణ రాష్ట్రంలో పి ఆర్ టి యు సంఘాన్ని బలోపేతం చేసే విధంగా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర పి ఆర్ టి యు అసోసియేట్ అధ్యక్షులు గా నూతనంగా ఎన్నికైన సామినేని శ్రీనివాసరావు అన్నారు నడిగూడెం మండల కేంద్రంలో పాత్రికేయలతో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన పిఆర్టియు సంఘ సమావేశంలో నడిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేయుచున్న సామినేనిశ్రీనివాసరావు ను పిఆర్టియు సంఘం సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పింగళి శ్రీపాల్ రెడ్డి, కమలాకర్ రావులు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా తనను ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఎన్నిక అనంతరం మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ సామినేని శ్రీనివాసరావు చేత ప్రమాణస్వీకారం ఎంపిక చేసినట్లు తెలిపారు. మరొకసారి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నిక చేయటం పట్ల సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జోతుల చంద్రశేఖర్, రామలింగారెడ్డి, గౌరవ అధ్యక్షులు బి కోటయ్య గారు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తీగలనరేష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పప్పుల వీరబాబు నడిగూడెం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాంపల్లి గోపిరెడ్డి, నాగేశ్వరరావు మరియు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్, కోదాడ మునగాల చిలుకూరు అనంతగిరి మేళ్లచెరువు చింతలపాలెం మఠంపల్లి గరిడేపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు, అంకులయ్య నాగేశ్వరరావు, మధు ,దొంగరి లక్ష్మీనారాయణ, సైదా ,రెహమాన్ శేఖర్ ,నరసింహారెడ్డి, కాసిం జహీర్ ఖాన్, మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఎర్ర కృష్ణారెడ్డి, ఎం ప్రభాకర్ కె.వి., బ్రహ్మానందం, దొంగరి లింగయ్య, రామారావు, బత్తిని గోపి, గడ్డం కృష్ణారెడ్డి , సాదే లక్ష్మీనారాయణ, పందిరి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా దుర్గయ్య యాదవ్



**రామన్నపేట, విశాల భారతి:** అఖిల భారత యాదవ మహాసభ లోయాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ముక్కామల దుర్గయ్య యాదవ్ ని యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుల యొక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్ జిల్లా అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ అయోధ్య యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది భువనగిరి దీప్తి హోటల్లో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో నియామక పత్రాన్ని తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ముక్కామల దుర్గయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవ యాదాద్రి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బాబురావు యాదవ్ కి యాదవ జిల్లా అధ్యక్షులకు వర్కింగ్ ప్రెసిడెంట్ అయోధ్య యాదవ్ కి ధన్యవాదాలు తెలుపుతూ యాదవుల సామాజికంగా రాజకీయంగా ఎదగడం కోసం యాదవులు సమస్యలు పరిష్కారం కోసం నా వంతుగా నేను పని చేస్తానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు ఆనంద్ యాదవ్ అఖిల భారత యాదవ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కెర్ల వెంకటేష్ యాదవ్ రామన్నపేట ఎంపీపీ జ్యోతి బలరాం రామన్నపేట మండల యాదవ మహాసభ అధ్యక్షులు కార్యదర్శి తిరుగుడు మల్లికార్జున్ యాదవ్ జంగిలి నరసింహ యాదవ్ యాదవ విద్యావంతుల వేదిక రామన్నపేట మండల అధ్యక్షులు గోగు వెంకటేష్ యాదవ్ యాదవ రామన్నపేట మండలం ఉపాధ్యక్షులు సింగన బోయిన జంగయ్య యాదవ్ లెక్చరర్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు గోగు శ్రీశైలం యాదవ్ ముక్కామల సత్తయ్య యాదవ్ ముక్కామల ఐలయ్య యాదవ్ సాగర్ల నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏక్ తారీక్ ఏక్ గంట శ్రమదానంలో మున్సిపల్ చైర్మన్

**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఆర్టీసి బస్టాండ్ లో ఏక్ తారీక్ ఏక్ గంట శ్రమదానం కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రమదానం చేశారు. బస్టాండ్ ప్రాంతంలో ఉన్నటువంటి చెత్తాచెదారం వ్యర్థ పదార్థాలు పిచ్చి మొక్కలను తీసివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామ దుర్గారెడ్డి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య కోనేటి కృష్ణ మెండే సైదులు, ఎండి శూకుర్, మేనేజర్ నుజహత్ పాతిమా మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కేటీఆర్ టూర్ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ అపూర్వరావు

**పర్యటన సందర్భంగా పోలీసులతో సమీక్ష**

**నల్లగొండ, విశాల భారతి:** నేడు రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జిల్లా పర్యటన సందర్భంగా యన్.జి కళాశాల లో ఏర్పాటు చేస్తున్న ప్రగతి నివేదన సభ ప్రాంగణాన్ని, అన్నపర్తి బెటాలియన్ లో హెలిప్యాడ్ భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అపూర్వ రావు పరిశీలించారు. అనంతరం అధికారులకు భద్రతా ఏర్పాట్లపై లక్ష్మి గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఐటీ హబ్ పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల శంకుస్థాపనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ట్రాఫిక్ డైవర్షన్,సభ ప్రాంగణాన్ని వచ్చేవారి పార్కింగ్ తదితర అంశాలపై ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వర్తించాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారుల సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర మంత్రి పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.బి డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్,నల్గొండ డిఎస్పీ శ్రీదర్ రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి,డి. సి.ఆర్.బి డిఎస్పీ సైదనాయక్,డి.టి.సి డిఎస్పీ విఠల్ రెడ్డి సిఐలు యస్. ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# పార్టీ పటిష్టతకు కృషి చేయండి

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**నడిగూడెం, విశాల భారతి :** బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నడిగూడెం గ్రామ శాఖ నూతన కమిటీ అధ్యక్షులుగా బోనగిరి ఉపేందర్,ప్రధాన కార్యదర్శిగా కాసాని సతీష్, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడిగా నక్కా సైదులను ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కార్యకర్తలు పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బడేటి చంద్రయ్య బొల్లం శ్రీనివాస్ దున్న సుధాకర్ దాసరి శ్రీనివాస్, జలీల్ అహ్మద్ గుండు శ్రీనివాస్, మేర ధనయ్య మేకల గంగరాజు దున్న వెంకటేశ్వర్లు దున్న అర్జున్ , మొరిశెట్టి రమణారావు,వందనపు మోహన్ రావు గజ్జి అప్పారావు, కొండా వెంకన్న, షేక్ జానీ మియా, కన్నెబోయిన మురళి, బడుగుల వెంకటేష్ శ్రీరాముల సైదులు, కలకొండ లక్ష్మయ్య పాల్గొన్నారు.



# వెలిమినేడు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- బీటీ రోడ్డు, సీసీ రోడ్డు, కమ్యూనిటీ భవనాలకు శంకుస్థాపన

**చిట్యాల, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఆదివారం నాడు రూ.9 కోట్లతో నిర్మించనున్న నేషనల్ హైవే ఇంద్రపాలనగరం వయా వెలిమినేడు, సిరిపురం బిటి రోడ్డు నిర్మాణ పనులకు, రూ.10 లక్షలతో నిర్మించనున్న బిసి కమ్యూనిటీ నిర్మాణ పనులకు, రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు, రూ.5 లక్షలతో చేపట్టనున్న యాదవ సంఘ భవనం మిగులు పనులకు, రూ. 5 లక్షలతో చేపట్టనున్న ముదిరాజ్ సంఘ భవనం మిగులు పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో ఉపసర్పంచ్ మహంకాళి మచ్చేందర్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇప్పటి వరకు గ్రామంలో 145 మంది లబ్ధిదారులకు 1కోటి 43లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి,705 ఆసరా పింఛన్లు,155 మందికి కేసీఆర్ కిట్లు అందించామన్నారు. 1300 మంది రైతులకు రైతు బంధు కింద ప్రతి సంవత్సరం 2కోట్ల రూపాయలు అందుతున్నాయని, 15 మందికి రైతులు చనిపోతే కుటుంబాలకి 5లక్షల చొప్పున రైతుబీమా అందించామని అన్నారు. బిఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతో గణనీయమైన అభివృద్ధి జరిగిందని, నేడు తెలంగాణ అభివృద్ధిలో దేశానికేఆదర్శంగా నిలిచిందని అన్నారు.పిలాయి పల్లి, ధర్మారెడ్డి కాలువల మరమ్మత్తు లు దాదాపు పూర్తి అయ్యాయ ని అన్నారు. కొద్దిరోజుల్లోనే గ్రామంలోని గ్రంథాలయాన్ని తన సొంత నిధులతో మరమ్మత్తులు చేసి గ్రంథాలయం కావలసినటు వంటి పుస్తకాలను తెప్పించి అందుబాటు లోకి తీసుకొస్తానని తెలిపారు. ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య,ఎంపిఒ పద్మ, పంచాయతీ రాజ్ ఏఈ శేంకర్ బాబు, ఎంపీటీసీలు దేవరపల్లి సత్తిరెడ్డి, స్వరూప నరసింహ, గ్రామశాఖ అధ్యక్షులు ఆరూరి శ్రీశైలం,నాయకులు సుంకరి యాదగిరి, బోయపల్లి శ్రీనివాస్ రత్నం నరసింహ, పాలెం మల్లేష్, బైకాని భవాని సురేష్, పైళ్ళ రఘుమారెడ్డి, కావలి శ్రీను, ముదిరాజ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఎంఎస్‌స్వామినాథన్ మృతి దేశానికి తీరని లోటు

- స్వామినాథన్ చేసిన సిఫార్సులు పక్కాగా అమలు చేయాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

**నల్గొండ, విశాల భారతి:** భారత హరిత విప్లవ సారథి, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ మృతికి సీపీఐఎం నల్లగొండ జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నదని సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం దొడ్డి కొమరయ్య భవన్లో ఎంఎస్ స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలవేసి నల్లగొండ జిల్లా కమిటీ జోహార్లు అర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎమ్మెస్ స్వామినాథన్ చేసిన సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం ద్వారానే వారికి ఘనమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని చెప్పారు. 1965 నుండి 1985వరకు భారతదేశంలో హరిత విప్లవాన్ని కొనసాగించి ఆహార ఉత్పత్తిలో దేశాన్ని స్వయం సమృద్ధం చేసిన శాస్త్రవేత్తగా స్వామినాథన్ పేరొందారని చెప్పారు. 1965లో స్వామినాథన్ ఆధ్వర్యంలో హరిత విప్లవం ప్రారంభించారని గుర్తు చేశారు. వరి, గోధుమల అధికోత్పత్తి వంగడాల వినియోగం ద్వారా విత్తనరంగంలో పెనుమార్పులు తెచ్చారని, భూసంస్కరణల అమలుకు కృషి చేసారని ఆహారధాన్యాల లోటుతో ఉన్న దేశం 1985 నాటికి ఎగుమతుల దేశంగా మారిందని, ఆహారధాన్యాలు ఎగుమతులు చేసే స్థితికి చేరామని గుర్తు చేశారు. హార్టికల్చర్ ఉత్పత్తులు కూడా ఎగుమతులు చేయగల్గామని, 1988లో ఎంఎస్ స్వామినాథన్ పరిశోధనా సంస్థ ప్రారంభించారని అన్నారు. డా॥స్వామినాథన్ చైర్మన్‌గా భారత ప్రభుత్వం 2004లో జాతీయ రైతుల కమిషన్‌ను ఏర్పాటు చేసిందని, వెంటనే కమిషన్ 2006లో నివేదిక సమర్పించారని పేర్కొన్నారు. ఆ నివేదిక ప్రకారం రైతుల పంటలకు ఉత్పత్తి వ్యయంపై 50శాతం ధర నిర్ణయించాలని, వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలని సూచించారని చెప్పారు. కార్పొరేట్‌ల లాభాల కోసం బిజెపి`ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం ఆ నివేదికను తొక్కిపెట్టిందని, వ్యవసాయ రంగంలో నల్లా చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చాలని చూస్తుందని విమర్శించారు. వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చి, దేశ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అహర్నిశలూ కృషి చేసిన శాస్త్రవేత్త స్వామినాధన్‌కు సిపిఎం ఘనమైన నివాళులు అర్పిస్తున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు *బండారు శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సిహెచ్ లక్ష్మీనారాయణ, పీ నర్సిరెడ్డి, గంజి మురళీధర్, దండెంపల్లి సత్తయ్య, ప్రజా సంఘాల నాయకులు రాజశేఖర్ రెడ్డి, వెంకటేశం, సైదులు తదితరులు పాల్గొన్నారు.





# నేడు కడ్తాల్ మండల కేంద్రంలో బందుకు పిలుపు

**ఆమనగల్లు, విశాల భారతి:** కడ్తాల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా కడ్తాల్ మండల పరిధిలోని ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కలశాల ఎర్పాటుకై రిలే నిరాహారదీక్ష చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ నాయకులను హరీష్ రావు పర్యటన సందర్భంగా అరెస్ట్ చేశారు. దీక్షను భగ్నం చేసి అరెస్టు చేసి తలకొండపల్లి మండల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం యువజన కాంగ్రెస్ నాయకులు రిలే నిరాహార దీక్ష చేస్తున్న అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. అక్రమ కేసులతో అక్రమ అరెస్టులకు బెదిరేది లేదన్నారు. ప్రజల కోసం, విద్యార్థుల కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే ఇలా భగ్నం చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, ప్రజా సమస్యల కోసం ప్రతిపక్షంగా పోరాడుతున్నామని, ప్రజల హక్కుల కోసం ప్రశ్నించే హక్కు, ఆందోళనలు చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని విమర్శించారు. ఈ అక్రమ అరెస్టులకు, కేసులకు నిరసనగా నేడు కడ్తాల్ మండల కేంద్రంలో బందుకు పిలుపునిస్తున్నామన్నారు. ఈ బందుకు మండల ప్రజలు వ్యాపారస్తులు, యువజన సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, కొ ఆప్షన్ సభ్యులు జాంగీర్ బాబా, ఎస్సీ సెల్ మరియు మైనార్టీ సెల్ అశోక్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు శబ్బుద్దీన్ , టౌన్ అధ్యక్షుడు భానుకిరణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు క్యామ రాజేష్, బోసు రవి, రాజెందర్ గౌడ్, తులసి రామ్, రమేష్, పాండు, ప్రవీణ్, వంశి, చందు గంజి, రామకృష్ణ, బాలకృష్ణ, రంగా, శ్రీను, ఇద్రిస్, విజయ్ రాథోడ్, సురేష్, నర్సింహా, మహేష్, శ్రీకాంత్, సెవ్యా, మల్లేష్, సత్యం, గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**దేవరుప్పుల, విశాల భారతి:** దేవరుప్పుల మండలం, సింగరాజుపల్లి గ్రామంలోని పలువురు సీనియర్ నాయకులు BRS పార్టీని వీడి ఓయూ జెఏసి నాయకుడు ఇప్ప పృథ్విరెడ్డి, నల్ల యాదగిరి, కొండ మల్లారెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ BRS పార్టీలో మొదటి నుండి ఉన్నవారికి,తెలంగాణ ఉద్యమంలో పని చేసిన వారికి సముచిత ప్రాధాన్యం లేదని..కేజీ టూ పీజీ ఉచిత విద్య అందిస్తానని మోసం చేసిందని..యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా, ఋణ మాఫీ చేయకుండా, ఉచిత ఎరువులు ఇస్తానని ఇవ్వకుండా రైతులను, కార్మికులు, మహిళలు అన్ని వర్గాలను BRS పార్టీ మోసం చేసిందని..రాష్ట్రంలో యువతను మద్యానికి బానిసలుగా చేసి యువతను పెడదోవ పట్టిస్తోందని..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలతో పాటు, రైతు డిక్లరేషన్, SC ST డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్, యువ డిక్లరేషన్లు చాలా బాగున్నాయని..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.BRS ను వీడి కాంగ్రెస్ లో చేరిన వారు అన్నారపు కృష్ణ, మంగ సారయ్య, పెండేల సత్తయ్య, పెండేల అంజయ్య, తోట స్వామి, కన్న రాజు, జోగు వీరస్వామి, వొట్టిపెల్లి మహేందర్, కర్రె బీరయ్య, బోయిని సోమయ్య తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాటోత్ చంద్రయ్య, ముత్తా కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బాల్య మిత్రుల కుటుంబాలకు పరామర్శ

**దేవరుప్పుల విశాల భారతి:** దేవరుప్పుల చిన్ననాటి స్నేహితులు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో 10వ తరగతి 20002001 సంవత్సరానికి చెందిన బాల్య మిత్రులు. వారి మిత్రులలో అజ్మీర బద్రు వాళ్ళ అన్న వీరన్న, జాటోత్ బాల్ రాజు తండ్రి సూర్య ఇటీవల మరణించగా ఆదివారం వారంతా కలిసి ధర్మాపురం పరిది లో గల దుబ్బతండ, పడమటి తండ లకు వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపాల్ ప్రశాంత్ సుమన్ శ్రీకాంత్ రవీందర్ రెడ్డి ఎల్లేష్ అజయ్ జాంబ మల్లేష్ శంకర్ వీరన్న యాకయ్య రామన్న రవిలాల్ తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

**మణుగూరు, విశాల భారతి :** స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీజీ,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి పిలుపు మేరకు మణుగూరు పట్టణ టౌన్ బీజేపీ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రవాస్ యోజన టౌన్ ఇంచార్జీ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి భిమల్ జైన్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, స్వచ్ఛ భారత్ కార్యక్రమ ను ప్రారంభించారు. మణుగూరు సురక్ష బస్టాండ్ ఆవరణలో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా బీ జె వై ఏమ్ అధ్యక్షులు భూక్యా తార ప్రసాద్, మాజీ టౌన్ ప్రధాన కార్యదర్శి బత్తిన.సాంబ, ప్రకాశ్, చరణ్, మున్నా, సదాలు, భూక్యా కాంతమ్మ, జ్ఞనదిప్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# తార ప్రసాద్ దంపతులకు ఘనంగా సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం, విశాల భారతి :** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా సంక్షేమ అధికారి విజేత అధ్యక్షతన ఆదివారం నాడు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా అడిషనల్ & జాయింట్ కలెక్టర్ రాంబాబు విచ్చేశారు. అమ్మ నాన్న వృద్ధాశ్రమం ను నెలకొల్పి నిర్వహిస్తూ వృద్ధుల ఆలనా పాలన చూస్తూ ఉన్న తార ప్రసాద్ దంపతులకు అడిషనల్ కలెక్టర్ రాంబాబు , జిల్లా సంక్షేమ అధికారిని విజేత చేతుల మీదుగా సన్మానం చేశారు .ఈ కార్యక్రమ ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేసే అవకాశం అమ్మ నాన్న వృద్ధాశ్రమం మణుగూరు నందు ఆశ్రయం పొందుతూ ఉన్న వృద్ధురాలు పెంచలమ్మ కి అందడం నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ సభ్యులు మరియు గ్రూప్ సభ్యులంధరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లో వయో వృద్ధుల అసోసియేషన్ సభ్యులు, జిల్లాలో వృద్ధశ్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఏక్ తారీఖ్.. ఏక్ గంట.. ఏక్ సాత్ శ్రమదాన్'

**మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతీ**



**తొర్రూరు, విశాల భారతి:** ఏక్ తారీకు. ఏక్ గంట. ఎక్సాట్ అనే కార్యక్రమాన్ని తొర్రూరు పట్టణ పరిధిలో 16వ వార్డు యందు చేపట్టడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య కమిషనర్ సరస్వతి అన్నారు. వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి తో కలిసి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీలోని 16 వార్డుల యందు అవగాహన కార్యక్రమాలను నిర్వహించి,వార్డుల యందు కొన్ని ప్రాంతాలను ,బస్టాండ్ పరిసర ప్రాంతాలను, అంగన్వాడి పరిసర ప్రాంతాలను, స్కూల్స్ పరిసర ప్రాంతాలను ఎంచుకొని పురప్రముఖులను,వార్డు ప్రజలను భాగస్వాములుగా చేసుకొని క్లీనింగ్ డ్రైవింగ్ లను నిర్వహించడం జరిగింది. విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ ,వ్యాసరచన పోటీలు మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. తొర్రూర్ సెంటర్ మరియు మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణం నందు శ్రమదానం చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈరోజు నుండి వార్డ్ ల బాధ్యత మనమే తీసుకుని తొర్రూర్ ను చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఏన్నమనేని శ్రీనివాసరావు మున్సిపల్ ఏ ఈ రంజిత్. కౌన్సిలర్లు భూసాని రాము. తునం రోజా. తూర్పాటి సంగీతా రవి. పేర్ల యమునా జంప. ధరవత్ సునీత జైసింగ్. నరుకుటి గజానంద్. చేకిలేలా అలివేలు. దొంగరి రేవతి శంకర్. కర్నే నాగజ్యోతి నాగరాజు. గుగులోతు శంకర్. కొలుపుల శంకర్. బీజ్జాల అనిల్ మాధవి. కో ఆప్షన్ సభ్యులు. గుండాల ఏకాంత నరసయ్య. కుర్ర కవిత శ్రీనివాస్. మహమ్మద్ జలీల్. జలకం శ్రీనివాస్. వార్డు కమిటీ సభ్యులు వార్డ్ ఆఫీసర్లు. బిల్ కలెక్టర్లు. సిబ్బంది పాల్గొన్నారు.



# పాడె మోసిన మంత్రి ఎర్రబెల్లి

**సర్పంచ్ మృతికి సంతాపం**

**తొర్రూరు, విశాల భారతి:** అకాలంగా మృతి చెందిన సర్పంచ్ అంత్యక్రియల్లో పాల్గొని మంత్రి స్వయంగా పాడే మోసి నాయకునిపై అభిమానం చాటుకున్నాడు. పార్టీ నాయకులకు అండగా ఉంటామని మరోసారి మంత్రి నిరూపించారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని జమస్తాన్ పురం సర్పంచ్ జూరెడ్డి రవీందర్ రెడ్డి (58) అనారోగ్య సమస్యలతో శనివారం అర్ధరాత్రి కన్నుమూశారు. సర్పంచ్ మరణ వార్త తెలుసుకున్న మంత్రి దయాకర్ రావు హుటాహుటిన గ్రామానికి చేరుకొని భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. రవీందర్ రెడ్డి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంత్యక్రియల్లో మంత్రి స్వయంగా పాల్గొని పాడె మోశారు. సర్పంచ్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుందన్నారు. రవీందర్ రెడ్డి అంకితభావం గల కార్యకర్త అని, గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం తపించేవాడని మంత్రి గుర్తు చేశారు. మంత్రి వెంట ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాకి రాల హరిప్రసాద్, సోమారం సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, ఎంపీటీసీ మునిగేటి శోభ, బీఆర్ఎస్ నాయకులు చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, బానోతు చందులాల్, నాయకులు పాల్గొన్నారు.



# గీతా కార్మికుల సంక్షేమానికి కృషి

- **గీతా కార్మికుల అభివృద్ధికి 100 కోట్ల వెచ్చింపు**
- **రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు**

**తొర్రూరు, విశాల భారతి:** తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తొర్రూరు గౌడ సంఘ నాయకులు రాష్ట్ర మంత్రి దయాకర్ రావు ను హన్మకొండలోని అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తొర్రూరు లో గౌడ సామాజిక వర్గానికి ఫంక్షన్ హాల్ నిర్మిస్తామని, దానికి స్థలం కేటాయిస్తామని మంత్రి హామీనిచ్చారు. గౌడ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ రూ.100 కోట్ల తో ప్రత్యేక పథకం ఏర్పాటుకు నిధుల కేటాయించడం హర్షనీయమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈత చెట్ల పెంపకం, లైసెన్స్ రెన్యువల్ గడువు పెంపు, లైసెన్స్ మంజూరు సులభతరం చేయడంతో గౌడన్నలు సంతోషంగా కల్లు విక్రయాలు జరుపుకొంటున్నారన్నారు. వారి సంక్షేమానికి మరిన్ని వసతులు కల్పించనున్నారని తెలిపారు. రూ.8 కోట్లు వెచ్చించి హైదరాబాద్‌లో నీరా కేఫ్ ప్రారంభించిందన్నారు. రాష్ట్రంలో గీత కార్మికుల సంక్షేమం ను దృష్టిలో పెట్టుకొని చెట్ల రకం పన్నును శాశ్వతంగా రద్దు చేశారన్నారు. అంతేకాకుండా గత బకాయిల ను సుమారు రూ. 8 కోట్ల ను పూర్తిగా మాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. గీత కార్మికులు ప్రమాదవశాత్తు తాటి, ఈత చెట్ల నుంచి పడి మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియాను రూ. 2లక్షల రూపాయల నుంచి 5 లక్షల రూపాయల కు పెంచమన్నారు. శాశ్వతంగా అంగవైకల్యం చెందిన గీత కార్మికుల కు గతంలో ఆపద్బాంధు పథకం ద్వారా రూ.50 వేలను మాత్రమే ఇచ్చేవారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో శాశ్వత అంగవైకల్యం చెందిన గీత కార్మికులకు రూ. 50 వేల నుంచి రూ.5 లక్షల రూపాయలకు పెంచినట్లు గుర్తు చేశారు. గీతా కార్మికులు బీఆర్ఎస్ కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్, గోపా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, మండల శాఖ అధ్యక్షులు రాయిపల్లి యాకయ్య గౌడ్, జీఎస్ పీఎస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమారస్వామి గౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి కుమార్ గౌడ్, నాయకులు పెరుమాండ్ల రమేష్ గౌడ్, చిత్తలూరి సతీష్ గౌడ్, అనపురం వెంకన్న గౌడ్, పరీదుల వెంకటేశ్వర్లు గౌడ్, బెల్లంకొండ దేవేందర్ గౌడ్, ముత్తిలింగం గౌడ్, రాజకుమార్ గౌడ్, నాగయ్య గౌడ్, నిమ్మల రవి గౌడ్, సోమయ్య గౌడ్, అశోక్ గౌడ్, మదన్ ప్రసాద్ గౌడ్, శోభన్ బాబు గౌడ్, అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు..



# ఎలక్ట్రీషియన్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**చిట్యాల , విశాల భారతి:** చిట్యాల మండల ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు నాయకులు నారబోయిన శ్రీనివాస్,చిట్యాల మండల గౌరవ అధ్యక్షులు బెల్లి యాదయ్య, రాష్ట్ర గౌరవ సలహాదారులు ఖమ్మం పాటి నరసింహ, హాజరై నూతన అధ్యక్షునిగా బరాల స్వామిని మరియు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ సలహాదారు లుగా తాడూరి చంద్రం, దామనూరి కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా కడారి వెంకన్న నీలకంఠం లింగస్వామి, కోశాధికారిగా ఎస్కే గౌస్ పాషా, ప్రధాన కార్యదర్శి గా ఉయ్యాల శివ, సహాయ కార్యదర్శులుగా జడల మహేష్, వైరాల రాహుల్, కొసనం శేఖర్, ప్రచార కార్యదర్శిగా ఉంద్రాతి నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా చికిలమెట్ల మహేష్, ఐతరాజు సురేష్, చింతల అశోక్ లను ఎన్నుకోవడం జరిగింది.



# ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు

**జఫర్ గడ్, విశాల భారతి :** ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ నివాసం వద్ద వరంగల్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నీలా రాజు, జనగామ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నీలా గట్టయ్య ఆధ్వర్యంలో జఫర్గడ్ మండల సర్పంచుల పోరం అధ్యక్షులు సొంటిరెడ్డి సంపత్ రెడ్డి కొనాయిచలం గ్రామానికి ముదిరాజుల కమిటీ హాల్ కావాలి అని కోరగా సానుకూలంగా స్పందించి కమిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని కొనాయిచలం గ్రామ సర్పంచ్,ముదిరాజులు ఎమ్మెల్సీ బండ ప్రకాష్ కి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఎంపీటీసీల పోరం అధ్యక్షులు ఎడ్ల వెంకట స్వామి,కొనయచలం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సింగరపు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# పెరక సంఘం కొత్త కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా లోకాని వెంకటయ్య**


**శాలిగౌరారం, విశాలభారతి:** శాలిగౌరారం మండలం ఆకారం గ్రామం లో ఆదివారం శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం లో పెరక సంఘం నూతన కార్యవర్గం కమిటీని ఆదివారం ఎన్నికున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గా లోకాని వెంకటయ్య,ఉపాధ్యక్షులుగా బస్వ రాజు వర్మ,సలహాదారులుగా సుంకరి లింగయ్య,కారే శంకరయ్య కార్యవర్గ సభ్యులుగా,ఆర్గనైజింగ్ సెక్రటరీ గా పోకల శేఖర్, సభ్యులుగా వలిశెట్టి రామచంద్రు, పోకల వెంకటయ్య,గోదాసు చిన్న మల్లయ్య,పాయిలి రాంబాబు,వలిశెట్టి యాదయ్య,పాయిలి శ్రీను,ముత్తినేని నాగరాజు, వలిశెట్టి సూరయ్య, బస్వ వీరయ్య లు ఎన్నికయ్యారు.



# సాంస్కృతిక, కళా రంగాలకు వన్నె పెంచాలి

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ, విశాల భారతి:** కోదాడలో సాంస్కృతిక కళా రంగాలకు వన్నె పెంచాలని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో తెలుగు విశ్వ విద్యాలయం ద్వారా కీర్తి పురస్కారాన్ని పొందిన కే ఆర్ ఆర్ కళాశాల తెలుగు లెక్చరర్ తెర సంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లుకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కోదాడ ప్రాంతంలో కవులు కళాకారులకు గాయకులకు కొదవలేదని పూర్వం నుండే కళారంగాల్లో పేరు గాంచిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కవులు, కళాకారులకు సాహితీవేత్తలకు పెద్దపీట వేశామన్నారు. నేడు ఉన్నత పదవుల్లో కవులు కళాకారులు సాహితీవేత్తలు ఉన్నారు అన్నారు. కౌలు కళాకారులకు నాయకులకు ప్రభుత్వం ఉపాధి కూడా కల్పించిందన్నారు. తెర సంస్కృతిక కళామండలి ద్వారా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కోదాడ ప్రాంతంలో కళా రంగానికి వేముల అండగా నిలబడ్డారని కొనియాడారు కళా రంగం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వేములకు కీర్తి పురస్కార అవార్డు రావడం అభినందనీయమన్నారు. కళ రంగాన్ని మరింత అభివృద్ధి చేసి భవిష్యత్తులో మరెన్నో అవార్డులు పొందాలన్నారు. ఈ సందర్భంగా వేములను ఆయన పూలమాలలతో మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, ప్రముఖులు పెద్దిరెడ్డి గణేష్, అందే సత్యం, పార సీతయ్య, రాయపూడి చిన్ని, బద్దం భద్రారెడ్డి, పిల్లుట్ల శ్రీను, పట్టణ పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ కౌన్సిలర్లు, కవులు, కళాకారులు, కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# యోగా పోటీలకు ఎంపికైన సౌమ్య విద్యామందిర్ విద్యార్థులు

**చిట్యాల ,విశాల భారతి:** నల్లగొండ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీలలో చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రుద్రారపు మల్లేష్ తెలిపారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు కుంభం నర్సిరెడ్డి, కార్యదర్శి నంద్యాల నర్సిరెడ్డి బంగారు పతకాలను అందజేశారు. అండర్ 8 10 బాలుర విభాగంలో చిలివేరు శ్రీరాం, మెట్టు యశ్వంత్ అండర్ 1012 బాలికల విభాగంలో మెట్టు వర్షిత, బాలుర విభాగంలో కొండ విశ్వసాయి, రుద్రారపు శివసాయి, బొమ్మగోని హేమంత్, 1214 బాలికల విభాగంలో కొండ అఖిల, బాలుర విభాగంలో మెట్టు మణికుమార్, ఆవుల వంశీ ఎంపికయ్యారు. వీరు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**తుంగతుర్తి, విశాల భారతి:** తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో బి ఆర్ఎస్ కే వి ఆధ్వర్యంలో నిర్వహించిన తుంగతుర్తి మండల భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమావేశానికి హాజరైన బి.ఆర్. ఎస్. కెవి నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు గాని గత నాయకులు గాని ఈ కార్మిక రంగాన్ని కార్మిక సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, కానీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ వచ్చిన తర్వాత అసంఘటితంగా ఉన్న ఈ కార్మిక రంగాన్ని సంఘటితం చేసి, కార్మిక సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి సారించి కార్మిక సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ బీమా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా అవకాశం కల్పిస్తూ నిరుపేదలైన భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను, డ్రైవర్లకు ఇన్సూరెన్సు అందజేస్తున్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యే గాదర్ కిషోర్ మాత్రమే అని అన్నారు. నియోజకవర్గం లో కార్మిక రంగానికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. అనంతరం మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కూరపాటి సోమేశ్, గడ్డం సోమేశ్, భవన నిర్మాణ సంఘము అధ్యక్షుడు బొంకురి శ్రీను, ప్రధాన కార్యదర్శి కోడిదల వెంకన్న, మల్లెపాక రాములు చిత్తలూరి రాజీవ్, కొండగడుపుల రామచంద్రు, వీరాస్వామి, ముత్తయ్య, రమణమ్మ, సాయమ్మ, జయమ్మ, ఇరు నాయక్, గుడిపాటిసైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## వృద్ధులను ప్రేమించడం ప్రతి ఒక్కరి బాధ్యత

■ తుంగతుర్తి తహసీల్దార్‌యాదగిరి రెడ్డి

తుంగతుర్తి , విశాల భారతి: అక్టోబర్ 1 ప్రపంచ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని తహసీల్దార్ ఆఫీస్‌లో తహసీల్దార్ యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులను ప్రేమించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వృద్ధుల పట్ల తమ కుమారుల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించి ఇబ్బందులకు గురి చేస్తే మీరు తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లయితే చట్టరిత చర్యలు తీసుకుంటామని అన్నారు.18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని, వృద్ధులు ఓటర్ కేంద్రాలకు రాకున్నా, ఓటు హక్కు వినియోగించుకునేటట్లు ప్రభుత్వం నిబంధన తయారు చేసిందని తెలిపారు. సంబంధిత రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లయితే మేమే మీ ఇంటికి వచ్చి ఓటు నమోదు చేసుకొని ఆ ఓటు ఓటర్ పోలింగ్ కేంద్రంలో వినియోగించే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం తాసిల్దార్ చేతుల మీదుగా వృద్ధులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సూపర్డెంట్ అల్లావుద్దీన్, ఓరుగంటి సత్యనారాయణ పోలవరపు సంతోష్, సామ సత్యనారాయణ, సోమయ్య వెంకన్న మహేష్ వృద్ధులు పాల్గొన్నారు.



## అభివృద్ధిపై ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చర్చకు సిద్ధమా?

■ భువనగిరి మైనార్టీ సెల్ మెంబర్ల సవాల్

**భువనగిరి టౌన్, విశాల భారతి :**తెలంగాణలో బీఆర్ఎస్ ,బీజేపీ, ఎంఐఎం ఒకటేనని, భువనగిరి నియోజకవర్గంలో మైనార్టీలకు చేసిన అభివృద్ధి ఏమిటో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ని రూపించడానికి సిద్ధమా..? అని యాదాద్రి జిల్లా భువనగిరి పట్టణ కాంగ్రెస్ మైనారిటీ కమిటీ సభ్యులు సవాల్ విసిరారు. ఆదివారం భువనగిరి పట్టణ స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ దగాను నిరూపించడానికి మేము సిద్ధమని, దమ్ముంటే భువనగిరి అంబేద్కర్ చౌరస్తాలో రచ్చబండకు రావాలని సవాల్ విసిరారు. తెలంగాణ వచ్చిన నాటి నుంచి మైనార్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని వారు ఎద్దేవా చేశారు. తెలంగాణలో సంక్షేమ పథకాలు చేపడుతుందని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలన్నింటిని తమ బీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకే కట్టబెడుతుందని వారు మండిపడ్డారు. తెలంగాణలోనే భువనగిరిలో ఉన్న ఈద్గా తొలి స్థానంలో ఉందని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయం చేసుకుంటూ భువనగిరి పట్టణంలో లని మైనారిటీలలో గొడవలను సృష్టిస్తుందని వారన్నారు. మైనారిటీలకు షాదీ ముబారక్ అందజేస్తున్నామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో మొదలు కాంగ్రెస్ పార్టీనే మైనార్టీల సంక్షేమాన్ని కోరుకుందని తెలిపారు. మైనార్టీల పండుగలకు ప్రభుత్వమే నిదిలిస్తుందని ఆ నిధులతో మేమే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి కి మైనారిటీలపై ఏమాత్రం ప్రేమ లేదని వారు పేర్కొన్నారు. మైనార్టీల ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరై గొప్పలు చెప్పుకోవడం కాదు చిత్తశుద్ధి ఉంటే పూర్తిస్థాయిలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్క మైనార్టీ కుటుంబానికి సంక్షేమ పథకాలన్నీ అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ రషీద్ హుస్సేన్ షరీఫ్ యువజన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు .అవేస్ చిస్తీ డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం డి మజార్ కౌన్సిలర్ సలావుద్దీన్ ఎండీ ఆబిద్ అలీ ఎండీ ఇసాక్ ఎండి అఫ్రోజ్ ఎండి సమీర్ ఎండి హుస్సేర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం

**భువనగిరి టౌన్ , విశాల భారతి:** భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాచమల్ల నరేష్ గారి తల్లి అనారోగ్యం రీత్య అకస్మాత్తుగా రాచమల్ల అండాలు చనిపోవడం జరిగింది. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జి పంజాల రామాంజనేయులు గౌడ్ రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ రూపాయలను కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్ మరియు భువనగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్ అందజేశారు. ఈ సందర్భంగా చిన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ఎల్లవేళలా పంజాల రామాంజనేయులు గౌడ్ అండగా ఉంటారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం వెంకటేష్, నోముల అంజిరెడ్డి, సిరికొండ వెంకటేష్, చింతకింది నవీన్, సిరికొండ వెంకటేశ్, సిరికొండ శ్రీనివాస్, నిలుగొండ బాలరాజ్ , గాజరాజు నరేశ్, కట్ట మహేష్, సిరికొండ వెంకటేష్, దొమ్మాట శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## యువత ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలి

■ ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండల్

**మునగాల, విశాల భారతి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి, యువజన, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై నేటి యువత ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పాలకవర్గాలపై ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరు కొండలు పిలుపునిచ్చారు. మునగాల మండల కేంద్రంలోని చిల్లంచర్ల రఘునాథం స్మారక భవన్లో ఏఐవైఎఫ్ మునగాల మండల కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ అందరికీ విద్యా వైద్య ఉపాధి సౌకర్యాల సాధన కోసం కృషి చేయాలని యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేదా వారికి నిరుద్యోగ భృతి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, నిరక్షరాస్యత, దారిద్ర్య నిర్మూలన కోసం, కులమత ప్రాంతీయ వివక్షతలకు, అసమానతలకు, ఉన్మాదాలకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. అవినీతి, లంచగొండితనాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏఐవైఎఫ్ మునగాల మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులు గుండగాని శ్రీను, ఉపాధ్యక్షులు అనంతుల మధు, ప్రధాన కార్యదర్శి సట్టు రాము, సహాయ కార్యదర్శి కాశిని నరేష్ లను ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ మునగాల మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ మునగాల మండలంలో ఉన్న ప్రజా సమస్యలపై ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారికి సూచించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు శివ, వినయ్, నరేందర్, నరేష్, ప్రణయ్, అనిల్, ఉమేష్, నందు, గోపి, మధు పాల్గొన్నారు.



## 'వృద్ధుల సంరక్షణ చట్టం పక్కాగా అమలు చేయాలి'

కోదాడ, విశాల భారతి:వయోవృద్ధులు, తల్లిదండ్రుల సంరక్షణ హక్కు చట్టమును ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని అఖిల భారత సీనియర్ సిటిజన్స్ సమాఖ్య కార్యవర్గ సభ్యులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. ఆదివారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం ను పురస్కరించుకొని కోదాడ విశ్రాంత ఉద్యోగుల భవనంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. కోదాడ డివిజన్ స్థాయిలో ట్రిబ్యునల్ అధికారులు వయోవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ అధ్యక్షులు గడ్డం నరసయ్య, సభ్యులు హరిబాబు, నరసయ్య, బిక్షం, రంగారావు, వరప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు




## సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు

**నారాయణఖేడ్, విశాల భారతి:**సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాకల్ ఉన్నత పాఠశాల గ్రంథాలయాన్ని సుధాకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే ర్యాకల పాఠశాల గత ఏడాది నుండి చంద్రశేఖర్ ఆచార్య కృషితో రాత్రివేళ సముదాయాల వారీగా చదువులు, ప్రతినిత్యం ఉదయం ఎనిమిది గంటలకే పాఠశాలకు విద్యార్థులు రావడం అత్యుత్తమ ఫలితాలు సాధించడం ఇలా ప్రత్యేక గుర్తింపు పొందడం తనని ఎంతో ఆకట్టుకున్నదని అన్నారు. అడగడంతోనే గ్రంథాలయంను సర్వోదయ ఫౌండేషన్ ఏర్పాటుకి కృషి చేసిందనారు. ఇప్పటి వరకు 25 గ్రంథాలయాలు ప్రారంభించామన్నారు. డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఎన్సిసి మాదిరిగానే విద్యార్థులు డ్రెస్ కొడ్ తో గౌరవ వందనం ఇవ్వండం, క్రమశిక్షణతో విద్యార్థులు చదవడం, ఇంత మంచి ఉపాధ్యాయులు ఉండడం గొప్ప వరం అన్నారు. అదేవిదంగా పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి కోసం లక్ష రూపాయలు ప్రకటించిన( ENT స్పెషలిస్ట్ ) డాక్టర్ సురేష్, మా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా పాఠశాల మైదానంతా సరిపోయే గ్రీన్ మ్యాట ్ను అందచేయనున్నట్లు కళాశాల ప్రాచార్యులు కళింగ కృష్ణ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, సర్పంచ్ సుజాత గుండ్రెడ్డి, మాజీ సర్పంచులు రాజు పటేల్,అంజయ్య, సర్వోదయ ఫౌండేషన్ రాజేష్ సక్సేన,వైద్యులు ఉపేందర్,సురేష్,ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌ఆచార్య,నర్సింలు,దత్తు,హనుమాన్లు, లక్ష్మణ్,పాండు, భూమయ్యలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి రెండుసార్లు గెలిచి అభివృద్ధి శూన్యం

■ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ షేక్ మజార్

**భువనగిరి టౌన్, విశాల భారతి :** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీల ముఖ్య కార్యకర్తల సమావేశం ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ షేక్ మజార్ (బబ్లు ) మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు ఈసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలబడతారు. భువనగిరి ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి మరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల ఓట్లు రెండుసార్లు ఏపించుకొని మైనార్టీలకు మరిచిన టీఆర్ఎస్ ప్రభుత్వం.. మోసపూరిత వాగ్దానాలు చేసి ముస్లిం మైనార్టీల ఓట్లు వేసుకొని 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని ముస్లిం మైనార్టీలకు వక్స్ బోర్డ్ ఆస్తులు పరిరక్షణకు జ్యూడిషియల్ పవర్ ఇస్తా అని నేటి వరకు హామీ నిలబెట్టుకొని బి ఆర్ ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలు గమనిస్తున్నారు స్థానిక భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి గారికి భువనగిరి ముస్లిం మైనార్టీలకు స్మశాన వాటిక గురించి రెండెకరాల స్థలము కేటాయించాలని అన్ని వసరత్తులో కూలిన షాదిహాన ఏర్పాటు చేయాలని పేద ముస్లిం యువకులకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మరియు కార్ లోన్లు, ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఇవ్వాలని పలుమార్లు డిమాండ్ చేసిన శేఖర్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో ముస్లిం మైనార్టీలకు హామీ ఇచ్చి మర్చిపోయారు, భువనగిరి పర్యటనకు వచ్చిన మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గారికి ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల సమస్యలపై వినతి భద్రం అందించిన నేటి వరకు అమలు కాలే ఈసారి ముస్లిం మైనార్టీలు పైల శేఖర్ రెడ్డికి వ్యతిరేకంగా మరియు టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాబోయే స్వారతీగ ఎన్నికలలో బుద్ధి చెప్పేది అందుకు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ , రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షుడు మహమ్మద్ నజీర్, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ బాబా, మైనార్టీ నాయకులు మన్సూర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## విలువలు లేని రాజకీయాలతో బాధపడతున్నా..

■ కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్

**రామన్నపేట, విశాల భారతి:** నకిరేకల్ నియోజకవర్గంలో జరుగుతున్న నీతి మాలిన విలువలు లేని రాజకీయాలకు ఆవేదన చెందుతున్నానని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ప్రజలకు ఏదో చేద్దామని నా వ్యాపారాలు, వ్యక్తిగత జీవితం పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీలో చేరాను. కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేసి పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే ఆ అభ్యర్థి పార్టీని మోసం చేసి పార్టీ మారితే నియోజకవర్గంలో పార్టీకి ఎవరూ దిక్కు లేరు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అయోమయానికి గురవుతున్న తరుణంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వం లో పార్టీని నా భుజస్కంధాలపై మోస్తూ 5 ఏండ్ల నుంచి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ పార్టీని బతికించాను. బీఆర్ఎస్‌పార్టీలో గెలవడు అని టికెట్ నిరాకరిస్తే కాంగ్రెస్ పార్టీకి ఆయన గెలుపు గుర్రం అంటూ , దొంగ సర్వేల పేరుతో పారాచూట్‌లో దింపి ఈయనే మీ అభ్యర్థి అంటే ఐదేండ్ల నుంచి పనిచేసిన తాను ఎటు పోవాలే.. ఇంత నీతిమాలిన రాజకీయాలకు నకిరేకల్ నియోజకవర్గం కేరాఫ్ అడ్రస్ అవుతున్నదని ఊహించలేదు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన, కార్యకర్తలను కాపాడుకున్న అయిన కూడా ఇంత అన్యాయం జరుగుతున్న నియోజకవర్గంలో ఏ ఒక్కరు సప్పుడు చేయక పోవడం నిజంగా బాధాకరం. ఏది ఏమైనా ఇన్నేండ్ల పాటు నా శక్తి మేరకు సాయం చేసిన.. పార్టీని బతికించిన. మా కాంగ్రెస్‌నేతలు రాజకీయాల్లో ''హత్యలు ఉండవు.. ఆత్మహత్య లే ఉంటాయి'' అని నిరూపించారు. నాకు కుటుంబ పరంగా , ఆర్థికంగా నష్టపోయిన తట్టుకునే ధైర్యం దేవుడు ఇచ్చాడు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చొరవ తీసుకోవాలి. నియోజకవర్గంలో అందరూ బాగుండాలి.. అందులో నేనుండాలి. ఎప్పుడు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా. ' అని రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వం

■ బిజెపి నేత కొయ్యల ఏమాజి విమర్శ



**బెల్లంపల్లి, విశాల భారతి:**రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు ముందస్తు అరెస్టుల పేరుతో వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్నారని, ప్రతి పక్ష పార్టీల నాయకులను అర్ధ రాత్రి అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం హేయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బెల్లంపల్లి నియోజకవర్గ ఇంఛార్జి కొయ్యల ఏమాజి తీవ్రంగా విమర్శించారు. మంత్రి కెటీఆర్ ఈ రోజు మందమర్రికి వస్తున్న సందర్భంగా అర్ధ రాత్రి మంచిర్యాలలో ఇంటికి వచ్చి అక్రమంగా అరెస్ట్ చేశారు అని తెలిపారు. ప్రివెంటివ్ అరెస్ట్ పేరుతో పోలీసులు మానవ హక్కులను ఉల్లంఘిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



# మండలంలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

**రామన్నపేట, విశాల భారతి:** రామన్నపేట మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మండల్ విస్తారక్ ప్రభాస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బీజేపీ మండల అధ్యక్షుడు తాటిపాముల శివకృష్ణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏలె చంద్రశేఖర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరికంటి మొగులయ్య పాల్గొని మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు మండలంలోని అన్ని బూత్ కమిటీలను పూర్తి చేసి రానున్న ఎన్నికలలో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు అదేవిధంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రామన్నపేట పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో స్వచ్ఛ భారత్ నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ జాయింట్ కన్వీనర్ మాదూరి ప్రభాకర్ రావు జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు దోగిపర్తి సుభాష్ వనం అంజయ్య శానకొండ బిక్షమాచారి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శానకొండ మల్లికార్జున చారి మండల కోశాధికారి బట్టే రమేష్ కిసాన్ మోర్చా అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి యువమోర్చా అధ్యక్షులు అక్కెనపల్లి సైదులు ఎస్సీ మోర్చ్ అధ్యక్షులు గాదె నరేష్ కుమార్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పల్లపు దుర్గయ్య ఓబీసీ మోర్చమండల అధ్యక్షులు వెంకటేష్ బిజెపి సీనియర్ నాయకులు జెల్లా లక్ష్మీనారాయణ రాపోలు నరేష్ శక్తికేంద్ర ఇంచార్జ్ లు ముగ్గు నరసింహ బుడిగ వెంకటేష్ ముత్యాల స్వామి నోముల శ్రీను రచ్చ ఆనంద్ మద్యపురి ఐలయ్య బెజ్జంకి శివకుమార్ శివరం జని గంగపురం గణేష్ ఘట్కు శీను దావనూరు రాములు, బైనబోయిన రమేష్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.





# సీఎం కేసిఆర్ రైతు కాబట్టే రైతు కష్టాలు తెలుసు

- పెట్టుబడి, కరెంట్, సాగునీటి గోస తీర్చి రైతుకు భరోసాగా నిలిచారు

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో 149 కోట్లతో 3,500 ఎకరాలకు సాగు నీళ్లు అందించే బాల్కొండ, చిట్టాపూర్, సుర్బి ర్యాల్ లిఫ్ట్ నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ మేరకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తమ చిరకాల కోరికను తీర్చుతున్న మంత్రికి.. రైతులు, గ్రామస్థులు గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసిఆర్ స్వయానా రైతు కాబట్టే రైతు కష్టాలు పూర్తిగా తెలుసన్నారు. అందుకే పెట్టుబడి సాయం, 24గంటల ఉచిత కరెంట్, సాగునీటి గోస తీర్చి రైతుకు భరోసాగా నిలిచారన్నారు. 300 కి.మీ కింద నుంచి కాళేశ్వరం నీటిని ఎస్సారెస్పీ కి ఎదురెక్కించిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్ దే అని అన్నారు. చిట్టపుర్ లిఫ్ట్ ద్వారా 3,500 ఎకరాలకు సాగునీటి సౌలభ్యం కానుందని, అందులో చిట్టాపుర్ 2వేల ఎకరాలు, బాల్కొండ 1240 ఎకరాలు, శ్రీరాంపూర్ 282 ఎకరాలకు కొత్తగా లిఫ్ట్ ద్వారా సాగు నీరు అందనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ మధు శేఖర్, డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, కోటపాటి నర్సింహ నాయుడు, ఇరిగేషన్ సి.ఈ మధుసూదన్ పలువురు ఎస్.ఈ లు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# వార్డ్ అభివృద్ధి నా లక్ష్యం

- కౌన్సిలర్ బండి ప్రభాకర్

**బెల్లంపల్లి, విశాల భారతి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం 13వ వార్డు గంగారం నగర్ ఏరియాలోని మల్యాల రవి గల్లిలో ప్రజలు వాటర్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో కొత్త బోరు వేయించి మోటార్ బిగించి ఇంటింటి పైపు లైన్ కనేక్షన్లు ఇప్పించిన కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ ని గల్లీలోని ప్రజలు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బొడ్డు దాసు, మల్యాల రవి, ఆసం అఖిల్, బిట్టు, పేతురు, లచ్చన్న, కంక తిరుపతి, బండ రవి, బండి శంకర్ పులి, శ్రీను, దుర్గం నాగేష్, శ్రీను, బస్తి మహిళలు పాల్గొన్నారు.



# హామీలు అమలు చేతకాక అక్రమ అరెస్టులా

- ఉగ్రవాదులు, టెర్రరిస్టుల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్బంధిస్తారా?

**బెల్లంపల్లి, విశాల భారతి**:బిఆర్ఎస్ మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా, వివిధ రాజకీయ, వామపక్ష, కార్మిక సంఘాల నాయకులను నిర్బంధించటం దుర్మార్గం, ఆచరణ సాధ్యంకాని, అమలు చేయ చేతకాని.. ప్రభుత్వాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న, ప్రశ్నిస్తున్న గొంతులు నొక్కటం నిర్బందించటం అప్రజాస్వామికం. ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా కోల్ బెల్ట్ లో కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు జరపాలని సిపిఐ మ్మెల్ న్యూ డెమోక్రసీ, టీడీపీ, పట్టణ కమిటీ హెచేహమ్స్, తీవ్రంగా ఖండిస్తున్నాం. ముందస్తు అరెస్టయిన వారు ఎండీ చాంద్ పాషా, ఇఫ్టు , రాష్ట్ర సహాయ కార్యదర్శి, టీ మణిరామ్ సింగ్, టీడీపీ, పట్టణ అధ్యక్షులు సుదర్శన్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి మల్లయ్య టీడీపీ , పట్టణ ఉపాధ్యక్షులు,హరికిషన్ పాండే,టీడీపీ ,యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంగ్రామ యాత్ర వాలంటీర్ కుటుంబాన్ని పరామర్శించిన సంగప్ప

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ మండలమ్ గ్రామానికి చెందిన రాజు గౌడ్ ఇటీవల హార్ట్ స్ట్రోక్ తో స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జన వాడే సంగప్ప పరామర్శించారు. ఈ మేరకు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాల్సిందిగా ప్రార్థించారు. అందరితో కలుపుగోలుగా ఉండే యువకుడు రాజు అకాల మరణం చాలా బాధాకరమని అన్నారు. బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రలో భోజన వసతి విభాగంలో పనిచేసిన విషయాన్ని సంగప్ప గుర్తు చేసుకున్నారు. సంగప్ప వెంట బిజెపి నాయకులు సాయిరాం తదితరులు ఉన్నారు.



# కేసీఆర్ భయానికి సంకేతం అక్రమ అరెస్టులు

**ఆమనగల్లు, విశాల భారతి:** కెసిఆర్ కు భయం పట్టుకుందని.. అందుకు అక్రమ అరెస్టు నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం హరీష్ రావు కల్వకుర్తి నియోజకవర్గ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టులకు శ్రీకారం చుట్టారని వారు విమర్శించారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రశ్నించేందుకు వెళ్తున్న తరుణంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ సాగిస్తున్న నిరంకుశ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని చెప్పారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపడం వారి తరం కాదని వారు తెలిపారు. అరెస్టయిన వారిలో ఆమనగల్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్, జిల్లా నాయకులు వస్పుల శ్రీశైలం, తాలూకా కార్యదర్శులు, అలిమ్, సురేష్ నాయక్, పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు పరిద్,మండల నాయకులు, సురేష్ నాయక్,శ్రీధర్ నాయక్, రవీందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు..



# పసుపు బోర్డు ప్రకటనతో బాల్కొండ నియోజకవర్గంలో సంబరాలు

**బాల్కొండ, విశాల భారతి:** మహబూబ్ నగర్ ప్రజా గర్జన భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పసుపు బోర్డును ప్రకటించడంతో బాల్కొండ నియోజకవర్గంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో మోర్తాడ్, బాల్కొండ మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ఫ్లెక్సీ కి రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏలేటి మల్లికార్జున్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా రైతుల చిరకాల కోరిక పసుపు బోర్డు అని అన్నారు. ఎంపీ ధర్మపురి అర్వింద్ హామీ మేరకు ప్రధాని పసుపు బోర్డును ప్రకటించడం రైతాంగానికి శుభవార్త అని హర్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ చరిత్రలో ఎందరో ఎంపీలను చూశాం కానీ ఎంపీ అర్వింద్ లాంటి నిబద్ధత కలిగిన నాయకున్ని ఎన్నడూ చూడలేదన్నారు. బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నాయకులు కేవలం మాటలు చెప్పడానికే కానీ చేయడానికి పనికిరారాని విమర్శించారు. అనంతరం స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ 2 మాజీ ఎమ్మెల్యే సొతుకు సంజీవ రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తోట చిన్నయ్య, బాల్కొండ మండల అధ్యక్షుడు అంబటి నవీన్, ముప్కాల్ మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్ రెడ్డి, మెండోరా మండల అధ్యక్షుడు సాయన్న, కమ్మర్ పల్లి మండల అధ్యక్షులు కట్ట సంజీవ్ కుమార్,మోర్తాడ్ మండల అధ్యక్షుడు పుప్పాల నరేష్,బిజెపి నాయకులు,కార్యకర్తలు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మొహమ్మదియా జులుస్ వేడుకలు

**బెల్లంపల్లి, విశాల భారతి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో మొహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైవ సల్లెం జన్మదినం సందర్భంగా పట్టణ కేంద్రంలోని ముస్లిం సోదరులు భారీ ఎత్తున జులుస్ నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా తాజ్ బాబా సేవాసమితి వ్యవస్థపాక అధ్యక్షులు ఉస్మాన్ పాషా అతని బృందంతో కలిసి యాచకులకు పండ్లు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త జన్మదినం ముస్లిం సోదరులు అత్యంత పవిత్ర రోజుగా భావించే ఈ రోజు నలుగురి ఆకలి తీర్చాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. అదే విధంగా భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో ప్రతీ భారతీయ పౌరుడు ముందుకు సాగాలని.. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే విధంగా నిత్యం మనం ఇలాగే కలిసి మెలిసి ఉండాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజ్ బాబా సేవాసమితి సభ్యులు గౌస్, ఫరీద్, హాజి, వాజిద్, సోను, ఉమేర్ నవాజ్, సాహిల్ తదితరులు పాల్గొన్నారు.



# హైవేపై అంగన్వాడీల ధర్నా..

- భారీగా నిలిచిన వెహికిల్స్..

**నర్సింహులపేటవిశాలభారతి:** మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం వంతడపల వరంగల్ ఖమ్మం నేషనల్ హైవే పై అంగన్వాడీలు రాస్తారోకో నిర్వహించారు. కనీస వేతనంతో తమ డిమాండ్లను పరిష్కరించాలని హైవేపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. దీంతో హైవేపై రాకపోకలు బంద్ కావడంతో భారీగా వెహికిల్స్ నిలిచిపోయాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి రాస్తారోకో నిర్వీయం చేశారు. గత కొన్నిరోజులుగా వివిధ రకాలుగా నిరసన తెలుపుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా సీఎం కేసీఆర్ తమ సమస్యలు పరిష్కరించాలని లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# వివిధ గ్రామాలలో స్వచ్ఛత హీ సేవ

**సైదాపూర్, విశాల భారతి:** మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నాయకులు, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా రహదారులను పరిశుభ్రం చేశారు. అనంతరం సోమారం సర్పంచ్ పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రం చేసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. డెంగీ, మలేరియా వంటి వ్యాధుల నుంచి పరిరక్షించుకోవచ్చని



తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పైడిమల్ల తిరుపతి గౌడ్, పంచాయతీ కార్యదర్శులు అభిలాష్, జక్కి తిరుమల, పోరెడ్డి నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు వీరగోని మహేందర్, కరోబార్లు తిరుపతి, శ్రీనివాస్, రాజేందర్,గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యలపై ఎన్ఎస్యుఐ రాజీ లేని పోరాటం

**ఆమనగల్లు, విశాల భారతి:** ఆమనగల్లు మండల కేంద్రంలోని వివిధ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఆదివారం ఎన్ఎస్యూఐలో మండల అధ్యక్షుడు ఎండి ఫరీద్ ఆధ్వర్యంలో చేరారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాజీలేని ఎన్ఎస్ఎయూఐ పోరాటాలు చేస్తుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువత సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వికాస్ నాయక్, తరుణ్, మధు, కుమార్, సురేష్ పాల్గొన్నారు.



# ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

- ఆకట్టుకున్న మక్కా మదీనా ఖాబా షరీఫ్ ప్రదర్శన

**ఆమనగల్లు, విశాల భారతి**:ఆమనగల్లు, వెల్జాల్ పట్టణంలో ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మస్జీద్ లలో ప్రతేక ప్రార్థనలు నిర్వహించి జాగరణ చేపట్టారు. ఆదివారం పట్టణంలో ముస్లీం మైనార్జీ నాయకులు, సోదరులు, యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రధాన రహదారిపై నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ పలు విధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకొని సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ బలరాం ఆధ్వర్యంలో సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించా





# దేశంలో అన్ని రంగాల్లో తెలంగాణ నంబర్ వన్

- రూ 27.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- రూ.1.25 నిర్మించిన మోడల్ గ్రంథాలయం ప్రారంభోత్సవం

**ఆమనగల్లు, విశాల భారతి :**దేశంలో అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచిందని ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. విద్య వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వము పెద్దపీట వేస్తుందన్నారు. ఆమనగల్లు పట్టణ కేంద్రంలో రూ.27.50 కోట్లతో నిర్మిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే జయపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపనలు చేశారు. రూ.17.50కోట్లతో నిర్మించే 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన, రూ.10 కోట్లతో నిర్మించేపల్లి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం రూ.1. 25కోట్లతో అత్యాధునిక హంగులతో నిర్మించిన మోడల్ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసే అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రతి పక్ష పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు ఓర్వలేక కేవలం రాజకీయ లబ్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. వారు చెప్పే మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలకు స్థానం లేదని, మరో మారు కల్వకుర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ రాజు, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, రాష్ట్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్, వెంకటరమణ, గ్రంథాలయాల డైరెక్టర్ కమటం రాధమ్మ వెంకటయ్య, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, జడ్పిటిసిలు అనురాధ, ఉప్పల వెంకటేష్, విజిత రెడ్డి, ఎంపీపీ నిర్మల, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు పత్య నాయక్, గ్రంథాలయ ఇంచార్జ్ సత్యరాములు, బిఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి, సయ్యద్ ఖలీల్, జహంగీర్, వెంకటయ్య, నిట్ట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# నా జీవితం ఆర్మూరు ప్రజలకే అంకితం

- మీ బిడ్డను మళ్లీ దీవించండి
- హ్యాట్రిక్ విజయంతో సరికొత్త చరిత్ర సృష్టిస్తా
- కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు

**ఆర్మూర్, విశాల భారతి:**నా జీవితం ఆర్మూరు నియోజకవర్గ ప్రజలకే అంకితం' అని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ఆమ్దాపూర్, వల్లభాపూర్, సీ.హెచ్ కొండూర్, వెల్మల్, అయిలాపూర్, అడవి మామిడిపల్లి గ్రామాలకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు కార్యకర్తలు, వివిధ కుల సంఘాల సభ్యులు, పెర్కిట్ పట్టణానికి చెందిన వీడీసీ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులలై తామంతా బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఆర్మూరు లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వారిని జీవన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి టీఆర్ ఎస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ రథసారధి అని, ప్రజలే ఈ ప్రభుత్వానికి వారధి అని పేర్కొన్నారు. "మీ కడుపులో తల పెట్టి అడుగుతున్నా.. మీ బిడ్డను మళ్లీ దీవించండి. హ్యాట్రిక్ విజయంతో సరికొత్త చరిత్ర సృష్టిస్తా. ప్రపంచ స్యాయిలోనే తెలంగాణకు వన్నె తెస్తున్న 450 పథకాలు నిజంగా కీర్తికిరీటాలు. కేసీఆర్ లాంటి విజనరీ సీఎంను గతంలో ఎప్పుడైనా చూసారా అని ప్రశ్నించారు. కేసీఆర్ నేతృత్వంలో "తెలంగాణ గడ్డ అభివృద్ధికి అడ్డాగా మారింది. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ శక్తి వంచన లేకుండా పని చేస్తున్నారు." ఆర్మూర్ గతంలో ఎట్లుంది?.. ఇప్పుడెట్లుంది?. ప్రజల ఆశీస్సులతో మూడోసారి గెలిచి అభివృద్ధిలో ఆర్మూర్ నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా నిలుపుతానని జీవన్ రెడ్డి స్పష్టంగా చెప్పారు.



# సర్పంచ్ల ఫోరం అధ్యక్షునికి సన్మానం చేసిన కుల సంఘం నాయకులు

**సైదాపూర్, విశాల భారతి:**ఎగ్లాస్పూర్ పద్మశాలి సంఘం ఆవరణలో ఇటీవల సైదాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా నియమితులైన పద్మశాలి ముద్దుబిడ్డ, యువ కెరటం కొండ గణేష్ వెన్కేపల్లి సర్పంచ్ ని ఎగ్లాస్పూర్ పద్మశాలి సంఘ కులస్తుల సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి, ఘనంగా సత్కరించారు. రానున్న రోజులలో మరెన్నో ఉన్నత పదవులకు ఎదగాలని గ్రామ పద్మశాలి కులస్తులు నీ వెంట ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ గ్రామ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, గుండేటి వెంకటేశం సింగల్ విండో వైస్ చైర్మన్ గుండేటి శ్రీనివాస్ సభ్యులు వొడ్నాల శ్రీనివాస్,వోడ్నాల సత్య నారాయణ, రాపెల్లి రమేష్, రాపెల్లి వీరస్వామి, రాపేల్లి రాజేశం, గాజుల కుమారస్వామి, గాజుల మనోహర్, గాజుల భాస్కర్, గాజుల హరీష్, మంచికట్ల కుమారస్వామి, ముషం తిరుపతి, గుండెటి రాయమల్లు, వేణు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కు రాజీనామా చేసిన ఎమ్మెల్సీ, జెడ్పి వైస్ చైర్మన్

- హస్తం గూటికి కసిరెడ్డి, బాలాజీ సింగ్

**ఆమనగల్లు, విశాల భారతి:**అధికార పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకి లేఖ పంపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలన్న సంకల్పంతో సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల ద్వారా తెలంగాణ ఏర్పాటు లక్ష్యం నెరవేరుతుందనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం జూబ్లీహిల్స్ లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి, సంపత్ కుమార్ లను కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీ సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ రోజు లేదా రేపు ఢిల్లీ కేంద్రంగా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొనున్నారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ బిఆర్ఎస్ కు రాజీనామా ప్రకటించడంతో కల్వకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ కు గట్టి షాక్ తగిలినట్లేనని నాయకులు పేర్కొంటున్నారు.



# దేశంలోనే నెంబర్ వన్ సెక్యులర్ లీడర్ కేసిఆర్

- గాంధేయ మార్గంలో రాష్ట్రాన్ని సాధించి, రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేసిన వ్యక్తి కేసిఆర్
- కేసిఆర్ మదిలో ఉండే వ్యక్తి ప్రశాంత్ రెడ్డి

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం లక్కోర గ్రామం ఏఎన్జి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ ముస్లీమ్ మైనారిటీ మజీద్ ల అభివృద్ధి కోసం 3 కోట్ల నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీలను రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, రాజ్య సభ సభ్యుడు సురేష్ రెడ్డితో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆయా మసీద్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా హోం శాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసిఆర్ పాలన గంగా, జమునా, తహెజిబ్ ను తలపిస్తోందని, దేశంలోనే నెంబర్ వన్ సెక్యులర్ లీడర్ సీఎం కేసిఆర్ అని అన్నారు. ముస్లిం అభివృద్ధి కోసం గతంలో ఏ నాయకుడు కూడా సీఎం కేసిఆర్ లాగా ఆలోచన చేయలేదన్నారు. ముస్లిం బిడ్డకు రాష్ట్ర తొలి డిప్యూటీ సీఎం, రెండో సారి హోం శాఖ మంత్రి పదవులను ఇచ్చి యావత్ తెలంగాణ ముస్లిం మైనార్టీ ప్రజలను గౌరవించారని అన్నారు. హింసకు తావు లేకుండా గాంధేయ మార్గంలో రాష్ట్రాన్ని సాధించి, సాధించిన రాష్ట్రాన్ని ఆనతి కాలంలోనే నెంబర్ వన్ చేసిన వ్యక్తి సీఎం కేసిఆర్ ని అన్నారు. కేసీఆర్ మదిలో ఉండే వ్యక్తి మంత్రి ప్రశాంత్ రెడ్డి అని, ప్రశాంత్ రెడ్డి లాంటి మంచి మనసున్న నాయకుడు ఉండటం బాల్కొండ నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. తర్వాత రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసిఆర్ ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. సీఎం కేసిఆర్ ఎప్పుడూ మైనార్టీలకు మద్దతుగా నిలుస్తున్నారని, అభివృద్ధి వైపు నిలిచే సీఎం కేసిఆర్ కి, ప్రశాంత్ రెడ్డికి ముస్లిం సమాజం మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 204 గురుకుల పాఠశాలలో ఒక్కో విద్యార్థికి 1.25 లక్షలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. బాల్కొండ, భీమ్‌గల్ లో మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ మధు శేఖర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, పలువురు ముస్లిం మత పెద్దలు, రైతు నాయకుడు కోటపాటి నర్సింహ నాయుడు, ఆర్డీవో వినోద్, ఎసిపి జగదీష్ చందర్,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# లస్మన్నపల్లిలో శ్రమదానం

**సైదాపూర్, విశాల భారతి:**మండలంలోని లస్మన్నపల్లి గ్రామంలోని పోచమ్మ గుడి పరిసరాల్లో స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాయిత రాములు మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారని అన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే దోమల ఉధృతి పెరిగి తద్వారా ప్రజలు డెంగీ, మలేరియా, విష జ్వరాల బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలతో పాటు రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తా చెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పడెయ్యకూడదని గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి ,వార్డు సభ్యులు మేదరి శిరీష , బండ సరోజన, కో ఆప్షన్ సభ్యులు కొట్టే వెంకట్రెడ్డి , వివో ఏ శ్రీలత, వివో అధ్యక్షురాలు గుర్రాల మౌనిక, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# దురుసుగా ప్రవర్తించిన మహిళా కండక్టర్ పై చర్య తీసుకోవాలి

**సైదాపూర్, విశాల భారతి:**హుజురాబాద్ నుండి హుస్నాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ అద్దె బస్సు ts 02 ua 51 72 నంబర్ గల హుస్నాబాద్ డిపోకు చెందిన బస్సులో శిరీష, దేవిల కూతుర్లు చైత్ర, ఆరాధ్య ఈ నలుగురు కలిసి హుజురాబాద్ బస్టాండ్ లో బస్సు ఎక్కారు సాటి మహిళా కండక్టర్ టికెట్ తీసుకోండి అనగా మహిళా ప్రయాణికులు రెండు ఫుల్లు రెండు ఆఫ్ ఇవ్వండి అని అన్నారు. కండక్టర్ నాలుగు ఫుల్లు తీసుకోండి లేకపోతే దిగండి అని అన్నారు. మేము రోజు ప్రయాణిస్తున్నాము వాళ్లు చిన్నపిల్లలు హాఫ్ టికెట్ తీసుకుంటామని సాటి మహిళలు చెప్పగా కండక్టర్ వారిపై దురుసుగా మాట్లాడుతూ నాలుగు ఫుల్ టికెట్ తీసుకోండి లేకపోతే బస్ దింపేస్తా ఈ బస్సు నాది నా ఇష్టం వచ్చినట్టు ఉంటా అని బస్సును మార్గమధ్యలో ఆపి సాటి మహిళలు అని చూడకుండా అసభ్యకర మాటలు ఆడుతూ గొడవకు దిగింది. ప్రయాణికులను ఇబ్బందికి గురిచేసిన సాటి మహిళా కండక్టర్ తన అసభ్య ప్రవర్తనపై పోలీసులకు ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.



# డీసీసీబీ బ్యాంకు భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**విశాల భారతి:**నారాయణఖేడ్ పట్టణంలో నూతనంగా ఒక కోటి యాభై లక్షలతో నిర్మిస్తున్న జిల్లా సహాకార కేంద్ర బ్యాంక్ భవనానికి ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ అధ్యక్షుడు చిట్టి దేవేందర్ రెడ్డి, సీఈఓ శ్రీనివాస్, జిల్లా డైరెక్టర్లు వెంకట్రాములు, నరేందర్ రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ విజయ్, మునిసిపల్ చైర్మన్ రూబీన బేగం నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సెలర్ అభిషేక్ షెట్కార్, మజీద్, ఎంపీపీ లు మహిపల్ రెడ్డి, జంగం శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు సంగారెడ్డి, నర్సింహారెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.




# సంగప్ప ఆధ్వర్యంలో బిజెపిలోకి భారీగా చేరికలు


**నారాయణఖేడ్, విశాల భారతి**:నారాయణఖేడ్ నియోజకవర్గంలోఇప్పటివరకు కుటుంబ పార్టీల పాలనతో విసిగిపోయిన ప్రజలు బిజెపిపై నమ్మకంతో పార్టీలో చేరుతున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధిని చూసి కంగ్టీ మండలం దేగుల్వాడీ గ్రామం, నారాయణఖేడ్ మండలం పంచగామ నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్, బీఆరెస్ నుంచి యువకులు, రైతులు బిజెపి వైపు ఆకర్షితులు అవుతున్నారనీ ఆయన అన్నారు. మోడీ పాలనలో నారాయణఖేడ్ కు NH 161 జాతీయ రహదారి రావడంతో తమ ప్రాంత రూపురేఖలు కొంత వరకు మారాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు సాయిరాం, సగనాకర్, సతీష్, అశోక్ తో పాటు సతీష్ రెడ్డి (లడ్డు), నర్సింలు, విఠల్, వెంకటేష్, సంతు రెడ్డి, బాలాజీ, శిద్దారెడ్డి, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 4న భగవంత్ కేసరి సెకండ్ సింగిల్ రిలీజ్



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ డెడ్లీ కాంబినేషన్‌లో 'భగవంత్ కేసరి' ప్రమోషన్ కార్యక్రమాలు ఇప్పటికే జోరుగా జరుగుతున్నాయి. టీజర్ నుంచి ఫస్ట్ సింగిల్ వరకు ప్రమోషనల్ మెటీరియల్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. మాస్ ఫీస్ట్ తర్వాత, ఎమోషనల్ రైడ్ కోసం సిద్ధంగా ఉండండి. ఈ సినిమా నుంచి రెండో సింగిల్ ఉయ్యాలో ఉయ్యాలా అక్టోబర్ 4న విడుదల కానుంది. ఈ పాట భగవంత్ కేసరి బంధాన్ని నిర్వచిస్తుంది. పోస్టర్ లో బాలకృష్ణ నది ఒడ్డున కూర్చుని పాపతో సరదాగా గడుపుతున్నట్లు కనిపించింది. ఎస్ఎస్ థమన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. భగవంత్ కేసరి దసరా కానుకగా అక్టోబర్ 19న విడుదల కానుంది.

# 2024లో సూపర్ స్టార్ 'లాల్ సలాం'



అగ్ర హీరోలతో భారీ బడ్జెట్ సినిమాలను నిర్మించటంతో పాటు డిఫరెంట్ కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలకు ప్రాధాన్యతనిస్తూ రూపొందిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్. ఈ బ్యానర్‌పై ఎన్నో క్రేజీ ప్రాజెక్ట్‌స్‌ను నిర్మిస్తోంది. అలాంటి క్రేజీ ప్రాజెక్ట్‌స్‌లో ఒకటి 'లాల్ సలాం'. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా నటిస్తోన్న ఈ చిత్రాన్ని ఐశ్వర్య రజినీకాంత్ డైరెక్ట్ చేస్తున్నారు. ఆసక్తికరమైన విషయమేమంటే ఇందులో ముంబై డాన్ మొయిద్దీన్ భాయ్‌గా సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తుండటం విశేషం. రజినీకాంత్ కీలక పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో విష్ణు విశాల్, విక్రాంత్, జీవితా రాజశేఖర్, క్రికెట్ లెజెండ్ కపిల్ దేవ్ తదితరులు నటించారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతున్నాయి. ఈ సినిమాను 2024 సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్లు లైకా ప్రొడక్షన్స్ ప్రకటించింది. రీసెంట్‌గా జైలర్‌తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన తలైవర్ ఇప్పుడు 'లాల్ సలాం'తో సంక్రాంతికి అలరించనుండటంతో ఆయన అభిమానులతో పాటు సినీ ప్రేక్షకుల్లోనూ అంచనాలు పీక్స్‌కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా... లైకా ప్రొడక్షన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ "సూపర్‌స్టార్ రజినీకాంత్‌గారితో మా అనుబంధం కొనసాగుతుండటం మాకెంతో ఆనందంగానూ, గర్వంగానూ ఉంది. మా రిక్వెస్ట్ మేరకు ఆయన ఈ చిత్రంలో ఓ పవర్‌ఫుల్ పాత్రలో నటించారు. సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ లెవల్లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు.

# చంద్రబోస్‌కు ఘన సత్కారం



జాతీయ అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రముఖ గేయ రచయిత చంద్రబోస్ ని ఘనంగా సత్కరించారు. ప్రముఖ సినీ నటుడు శ్రీ ప్రదీప్ గారి ఆధ్వర్యంలో I FLY STATION ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శిల్పకళావేదిక లో కార్యక్రమం జరిగింది. చంద్రబోస్ రచించిన గీతాల గురించి వారే స్వయంగా తమ మనసులోని మాటలను తెలియజేస్తూ, ఆ పాటను ప్రముఖ గాయనీ గాయకులు గీతామాధురి దీపు పి విఎన్ఎస్ రోహిత్, సత్య యామిని, అతిథి భావరాజు, సాయి చరణ్ లతో పాడించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎందరో ప్రముఖులు హాజరు అయ్యారు. వారిలో మురళీ మోహన్, సంగీత దర్శకురాలు శ్రీలేఖ, రచయిత రామ జోగయ్య శాస్త్రి, జర్నలిస్టులు ప్రభు, సురేష్ కొండేటి తదితరులు పాల్గొన్నారు. ఇక ఈ కార్యక్రమంలో చంద్రబోస్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం అంటూ.. తన అన్నయ్యను వేదికపై పరిచయం చేశారు. తనను అన్నయ్య ఎంతో ప్రోత్సహించాడని గుర్తు చేసుకున్నారు. ఇక తన మిత్రులకు కూడా ధన్యవాదాలు అని చెప్పాడు. 95లో మొదలైన నా ప్రయాణం... 2023 వరకు 28 సంవత్సరంలో 800 సినిమాల్లో 3600పైగా పాటలు రాశాను. నాకు నా జీవితానికి పరిపూర్ణత తీసుకువచ్చిన సంతవత్సరం 2023, ఫిబ్రవరిలో గోల్డెన్ గ్లోబ్, రెండవదిహాలీవుడ్ క్రిటిక్స్ ఛాయిస్, మూడవది క్రిటిక్స్ అవార్డ్స్, నాలుగవది ఆస్కార్, ఐదవది బాంబే హంగామా అవార్డు, ఆరవది జాతీయ పురస్కారం. ఇలా ఈ ఏడాదిలో ఆరు అవార్డుల వర్షం కురిసింది. తెలుగుకి వెయ్యి ఏళ్ల సాహిత్య చరిత్ర ఉంది. రెండువేల సంవత్సరాల భాష చరిత్ర ఉంది. తెలుగులో పుట్టాం.. తెలుగులో పెరిగాం... తెలుగులో ఎదుగుతాం, తెలుగులో బతుకుతాం, తెలుగులో చనిపోతాం.. ఇక నాటు నాటు సాంగ్ రాసే అవకాశం ఇచ్చిన రాజమౌళి గారికి, కీరవాణి గారికి ఈ పాటను అలపించిన రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ గారికి హీరోలు రామ్ చరణ్, ఎన్టీఆర్, డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ గారికి ధన్యవాదాలు. నాటు నాటు పాటను 45 నిమిషాల్లో రాసినప్పటికీ.. దాన్ని పూర్తి చేయడానికి ఏడాదికి పైగా పట్టింది. అంత సహనంగా ఉన్నందుకు ప్రతిఫలం దక్కింది. ప్రతి గాయకుడికి, ప్రతి దర్శకుడికి, ప్రతి సంగీత దర్శకుడికి ధన్యవాదాలు. మురళీ మోహన్ గారు 83 ఏళ్లు శాశ్వత యువకులు. ఆయన హుషారుగా పాట వింటున్నారు. ఇక ఈ కార్యక్రమానికి వన్నె తెచ్చిన శాస్త్రి గారు.. మా ఇంటి ఎదురే ఉంటారు. ఆయన రావడం గొప్ప విశేషం. మీరందరూ లేకుండే నేను ఇక్కడ ఉండేవాడిని కాదు. భార్యని అర్ధంగి అంటారు. నేను అర్ధంగి అనను పూర్ణంగి అంటాను. ఈ కార్యక్రమం సక్సెస్ అవ్వడానికి కారణం అయిన స్పాన్సార్స్ కు చేతులెత్తి నమస్కారం చేస్తున్నాను.

# 'జై విఠలాచార్య' లాంటి పుస్తకాలు మరెన్నో పులగం చిన్నారాయణ రాయాలి

## మాటల మాంత్రికుడు త్రివిక్రమ్



జానపద బ్రహ్మ బి. విఠలాచార్య దర్శకత్వం వహించిన, నిర్మించిన సినిమాలు చూడని ప్రేక్షకులు ఉండరని అంటే అతిశయోక్తి కాదు. తరాలు మారినా తరగని ఆదరణ కల చిత్రాలు తీశారాయన. విఠలాచార్య సినిమా స్టైల్ ఆఫ్ మేకింగ్, ఆయన సినీ ప్రయాణాన్ని ఈతరం ప్రేక్షకులకు సమగ్రంగా పరిచయం చేయాలని సీనియర్ జర్నలిస్ట్, రచయిత పులగం చిన్నారాయణ సంకల్పించి... 'జై విఠలాచార్య' పుస్తకాన్ని తీసుకొచ్చారు. 'మూవీ వాల్యూమ్ మీడియా' ఆధ్వర్యంలో షేక్ జీలాన్ బాషా ఈ పుస్తకాన్ని పబ్లిష్ చేశారు. ప్రముఖ దర్శకులు, మాటల మాంత్రికులు త్రివిక్రమ్ శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. తొలి ప్రతిని సీనియర్ సివిల్ సర్వెంట్, రైల్వే ఉన్నతాధికారి రవి పాడి అందుకున్నారు. 'జై విఠలాచార్య' పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ''పులగం చిన్నారాయణ నాకు బాగా పరిచయం. ఆయన రాసిన ఇంతకు ముందు పుస్తకాలు కూడా నేను చదివా. ఇప్పుడు విఠలాచార్య గారిపై పుస్తకం రాశారు. విఠలాచార్య అంటే ఫాదర్ ఆఫ్ తెలుగు మాస్ సినిమా, ఫాదర్ ఆఫ్ జానపదాలుగా చెప్పుకోవచ్చు. ఆయన జీవితం, ప్రస్థానాన్ని జనం ముందుకు తీసుకు రావాలనే ప్రయత్నాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. పులగం చిన్నారాయణ గారు ఇంకా ఇంకా ఎక్కువ పుస్తకాలు రాయాలి. ఆయనకు ఆ శక్తి, ఆసక్తి... రెండూ ఉన్నాయి కాబట్టి పుస్తకాలు ఇలాగే రాయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను'' అని చెప్పారు. పులగం చిన్నారాయణ మాట్లాడుతూ ''విఠలాచార్య గారు సినిమాలు తీసినంత వేగంగా యి పుస్తకం రాశాను. సూపర్ స్టార్ కృష్ణ గారు, కైకాల సత్యనారాయణ గారు, జమున గారు, వాణీశ్రీ గారు, రాజశ్రీ గారు, జయమాలిని గారు, నరసింహ రాజు గారు ... ఇలా ఎందరో అతిరథ మహారథులతో ఈ పుస్తకం కోసం ఇంటర్వ్యూలు చేశా. అలాగే, విఠలాచార్య గారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆయనకు సంబంధించిన విషయాలు తెలుసుకున్నాను. తెలుగులో విఠలాచార్య గారు దర్శకత్వం వహించిన 39 సినిమాల తెరవెనుక విశేషాలు, ఎన్నో ఆసక్తికరమైన విషయాలు, ఇప్పటి వరకు ఎక్కడ లేని సమాచారంతో ఈ పుస్తకం రెడీ చేశా. సినిమాలు, సాహిత్యంపై విపరీతమైన అనురక్తి ఉన్న త్రివిక్రమ్ గారి చేతుల మీదుగా ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగినందుకు చాలా ఆనందంగా ఉంది'' అని చెప్పారు.

# లక్ష్యం కోసం వాణీకపూర్



బాలీవుడ్‌లో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఎదిగిన నటీమణుల్లో వాణీ కపూర్ ఒకరు. కపూర్ వంశస్తురాలిగా ఎంట్రీ ఇచ్చినా! తనకు తానుగానే పైకెదిగింది. 18-19 ఏళ్ల వయసులో ఎన్నో ఆర్ధిక ఇబ్బందులు ఎదుర్కుంది. ఒకానొక సమయంలో కుటుంబానికి అండగా నిలబడింది. కుటుంబం బాధ్యతలు నెత్తిన వేసుకుని సింగిల్ గానే ఆ బారాన్ని మోసింది. ఇలా ఓ వైపు కుటుంబం ఇన్ని రకాల ఇబ్బందుల్లో ఉన్నా! తన లక్ష్యాన్ని మాత్రం విడిచిపెట్టలేదు. ఓవైపు కుటుంబాన్నిచూసుకుంటూనే సినిమా ప్రయత్నాలు చేసి సక్సెస్ అయింది. అయితే నటిగా ఎదిగే క్రమంలోనే ఎన్నో అవమానాలు ...తిరస్కరణలకు గురైంది. అన్నింటిని తట్టుకుని నేడు మార్కెట్ లో నిలబడగలగింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో కెరీర్ జర్నీని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'సాధించిన విజయాలు..ఎదుర్కున్న సవాళ్లు.. చవిచూసిన పరాజయాలు వెనుక నాలోని బిడియం..పిరికితనం బావాలు నాలోని బయటపెట్టలేని మరో కోణం. ఒక మంచి పాత్ర చేసిన తర్వాత..ఒక పల్లెటూరి అమ్మాయిగా లేదా ఆడంబరమైన ట్రాన్స్ గర్ల్ గా నటించడం కోసమే. అలాంటి పాత్రలు చేయడానికి ఎన్నెళ్లైనా పట్టొచ్చు. ఓపికగా ఎదురు చూడాలంతే. నేను ఎన్నో ఆడిషన్స్ ఇచ్చాను. కొన్నింటిలో ఆడిషన్ ఇవ్వక ముందే తిరస్కరణకు గురయ్యాను. వాటికి కారణం నా మనసులో భావాలు సరిగ్గా బయట పెట్టకపోవడం వలనే అనుకుంటున్నాను.



# 'ఏందిరా ఈ పంచాయితీ' ట్రైలర్ లాంచ్

భరత్, విషికా లక్ష్మణ్ జంటగా ప్రభాత్ క్రియేషన్స్ బ్యానర్ పై ప్రదీప్ కుమార్.ఎం నిర్మించిన చిత్రం 'ఏందిరా ఈ పంచాయితీ'. ఈ మూవీతో గంగాధర.టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. విలేజ్ లవ్ ఎమోషనల్ డ్రామాగా ఈ చిత్రం రాబోతోంది. ఇందులో సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌ను కూడా చూపించబోతోన్నట్టుగా ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. తాజాగా హీరో శ్రీకాంత్ చేతులు మీదుగా ఈ మూవీ ట్రైలర్‌ను విడుదల చేయించారు మేకర్లు. ట్రైలర్ రిలీజ్ చేసిన అనంతరం హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ.. 'ట్రైలర్ బాగుంది. కొత్త టీం ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించింది. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. ఇక ఈ ట్రైలర్‌లో.. 'సాక్ష్యాలు ఉన్నవన్నీ నిజం కావు.. ఆధారాలు లేనివి అబద్ధాలు కావు' అంటూ పోలీస్ పాత్ర చెప్పే డైలాగ్‌తో ఇందులో క్రైమ్, సస్పెన్స్ అంశాలున్నాయని తెలుస్తోంది.. 'కొన్ని ప్రేమలు పెళ్లితో మొదలవుతాయి, కొన్ని పెళ్లికి ముందే ఆగిపోతాయి.. ఆగిపోయిన ప్రేమను వద్దనుకుంటే.. పెళ్లితో మొదలయ్యే ప్రేమను ఇవ్వాలనుకుంటున్నా' అని హీరోయిన్‌తో తండ్రి చెప్పే మాటలను ఓ ఎమోషనల్ లవ్ స్టోరీ ఉందనిపిస్తుంది.. ఆడదాని ప్రేమ అవసరాలు తీరేంత వరకే అంటూ హీరో ట్రైలర్ చివర్లో చెప్పిన డైలాగ్ చూస్తే.. ఇదొక ఎమోషనల్ లవ్ స్టోరీ అని అర్థం అవుతోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.